17వ వసంతంలోకి
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం | 27 డిసెంబరు 2023 | పేజీలు 13

పెనుకొండ బాబా ఉరుసు

# మహోత్సవం

స్వామి వారికి చాదర్ సమర్పణ

## సందల్ ఊరేగింపు మహోత్సవంలో పాల్గొన్న నగర మేయర్

### అత్యంత వైభవంగా ఉరుసు మహోత్సవం



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా లోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పెనుకొండ బాబా ఫక్రుద్దీన్ 751 ఉరుసు మహోత్సవంలో నగర మేయర్ మొహమ్మద్ వసీం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైఎస్ఆర్సిపి జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్ల బెగ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సందల్ మహోత్సవం లో పాల్గొని స్వామి వారికి చాదర్ ను సమర్పించారు. ప్రత్యేక దువ కార్యక్రమం లో పెనుకొండ దర్గా పీఠాధిపతి సజ్జాద్ బాబా తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పెనుగొండ బాబా దర్గా ఉరుసు మహోత్సవానికి

మిగతా 2లో

## అట్టహాసంగా "ఆడుదాం ఆంధ్ర"

# క్రీడా సంబరాలు

- జిల్లాకి పెద్దఎత్తున పథకాలు తీసుకురావాలి - ఎంపీ తలారి రంగయ్య
- ఆడుదాం ఆంధ్రలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలి-జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి
- రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద క్రీడా సంబరం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్లో మంగళవారం "ఆడుదాం ఆంధ్ర" క్రీడా సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆడుదాం ఆంధ్ర పోటీలను లాంఛనంగా ప్రారంభించే కార్యక్రమంలో ఎంపీ తలారి రంగయ్య, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ వసీం, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, అహుడా చైర్ పర్సన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జిల్లా మైనారిటీ చైర్ పర్సన్ సైఫుల్ల, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారులు విశ్వనాథ చౌదరి, వార్డు కార్పొరేటర్ సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.ముందుగా ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జడ్పి చైర్ పర్సన్, తదితరులు క్రీడా పతకాలను ప్రారంభించి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు క్రీడాజ్యోతిని వెలిగించారు. బెలూన్లను గాల్లోకి ఎగరవేసి లాంచనంగా పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు పథ సంచలనం (మార్చ్ ఫాస్ట్) చేశారు. ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడాకారులు అందరూ చక్కగా పాల్గొని ఆడాలన్నారు. అనంతపురం జిల్లాకి పెద్ద ఎత్తున పథకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ క్రీడాకారుల చేత ప్రమాణం చేయించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం చేయనటువంటి మంచి కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమమన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా సచివాలయ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈరోజు నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. ఈ పోటీల్లో 15 ఏళ్లు పైబడిన వారు పాల్గొనడం జరుగుతోందన్నారు. నిత్యం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై యంత్రాంగం నిమగ్నమై ఉంటుందని, వాటికి స్వల్ప విరామం ఇస్తూ మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసుకొని

మిగతా 4లో



చంద్రబాబును

# గెలిపించండి...

### నేనిచ్చిన మేనిఫెస్టోతో అభివృద్ధి ఏంటో నిరూపిస్తా - అస్మిత్‌రెడ్డి

యాడికి, మేజర్ న్యూస్ : అభివృద్ధి అంటేనే చంద్రబాబు గతంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి అంతా కాదు అప్పుడు ఎలా రోడ్లు ఉన్నాయి ఇప్పుడు ఎలా ఉన్నాయి రోడ్డు ప్రజలు గుర్తించాలి. అందుకే చంద్రబాబు గెలిపించండి అభివృద్ధికి పట్టంకట్టండి అంటూ తాడపత్రి టిడిపి ఇంచార్జ్ అస్మిత రెడ్డి అన్నారు. మంగళవారం యాడికి మండల కేంద్రంలోని పలు కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ప్రతి వృద్ధురాలు వద్దకు వచ్చి అమ్మ ఇది నీకు న్యాయమా అనిపిస్తుందా ఈ పాలన మంచి జరుగుతుందా అంటూ ప్రతి వారిని పలకరించారు చంద్రబాబు హయాంలో రోడ్లు ఎలా ఉన్నాయి,

మిగతా 02

## ఆడుదాం ఆంధ్ర..

# ఇది అందరి ఆట

### ఎమ్మెల్యే జొన్నలగడ్డల పద్మావతి



**శింగనమల మేజర్ న్యూస్ :**

మట్టిలో మాణిక్యాలైన గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రీడాకారులు గౌరవ వందనం సమర్పించారు. క్రీడా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆంధ్ర" కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో వివిధ నైపుణ్యాలు కలిగిన వారిని ఎంపిక చేసి వారిని మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి వరకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత పాలకులు విద్యకు, ఆటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. సీఎం జగనన్న విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ఆడుదాం ఆంధ్రా ఆటలపోటీలను విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి చెందిన విద్యార్థులు గోవర్ధన్ రెడ్డి,

మిగతా 02



పిఎస్ చాంబర్లో

# పెచ్చులూడిన పైకప్పు



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక రైతు భరోసా కేంద్రంలో కుందుర్పి సచివాలయం 1 మరియు 2 అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం 11 గంటలకు సమయంలో పంచాయతీ కార్యదర్శి ఛాంబర్ లోని కంప్యూటర్ సిస్టం వద్ద ఒక్కసారిగా పైకప్పు పెచ్చు ఉడి కింద పడింది. నిత్యం ప్రజలతోనూ అధికారులతో కిటకిటలాడే సచివాలయం మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఉన్నందున అటు అధికారులు ప్రజలు ఎవరూ సచివాలయంలో లేకపోవడంతో ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

## ఎస్సై ఉద్యోగాలు సాధించిన నలుగురు కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ అభినందన



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో కానిస్టేబుళ్లుగా పని చేస్తూ ఎస్సై ఉద్యోగాలు సాధించిన నలుగుర్ని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు. వీరంతా 2018 బ్యాచ్ నకు చెందిన వారు. బుక్కరాయ సముద్రం మండలం రేగడి కొత్తూరుకు చెందిన వి.మణికంతేశ్వరరెడ్డి ప్రస్తుతం జిల్లా పోలీస్ సైబర్ విభాగంలో కానిస్టేబుల్ గా పని చేస్తున్నారు. కర్నూలు జిల్లా రామాపురంకు చెందిన జి.సూర్య నారాయణ రెడ్డి జిల్లాలోని గుమ్మఘట్ట పోలీసు స్టేషన్లో ... పెద్దపప్పూరు మండలం యక్కలూరుకు చెందిన పి.శ్రావణి గుత్తి పోలీసు స్టేషన్లో... శింగనమల మండలం నాగులగుడ్డం తాండాకు చెందిన వెంకట లక్ష్మి అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్లో కానిస్టేబుల్ గా పని చేస్తున్నారు. వీరంతా ఇటీవల జరిగిన ఎస్సై ఉద్యోగాల నియామకంలో ఉద్యోగాలు సాధించారు. వీరంతా ఈరోజు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్పీ ఈ నలుగుర్ని అభినందించారు.

## ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన యూత్ కన్వీనర్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి చెందిన పూల రంగనాథ్ ను మరోసారి యూత్ కన్వీనర్ గా ఎంపిక చేశారు. యూత్ కన్వీనర్ ఎంపికకు సంబంధించి నాపై నమ్మకం ఉంచి మరోసారి యూత్ కన్వీనర్ ఎంపికకు సహకరించిన సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగా ఎమ్మెల్యే కు పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, వైస్సార్సీపీ యువజన నాయకులు ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి,వైస్సార్సీపీ సినియర్ నాయకులు పూల నారాయణ స్వామి, రవిప్రసాద్, సత్యనారాయణ,పవన్ సాయి, అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

## చేపల పెంపకంతో ఆర్థికాభివృద్ధి: ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని చిక్కవడియార్ చెరువులో పీఎంఎంఎస్ వై పథకం క్రింద 1.47 లక్షల చేప పిల్లలను ఆమె వదిలారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్యకారులకు ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూతనందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నీలం భాస్కర్ ఎమ్మార్వో రమాదేవి, ఎంపీడీఓ తేజ్యోష్ణ, సర్పంచ్ పార్వతి, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు యం. నగేష్, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ఎఫ్ డి.వో పక్కీరయ్య, వైఎస్సార్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు, మత్స్య శాఖ సొసైటీ డైరెక్టర్స్ భాస్కర్,ఎంపీటీసీ వెంకటలక్ష్మి,రామాంజినేయులు,పూల నారాయణ స్వామి, రుద్రప్ప, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ బాబా ఉరుసు మహోత్సవం



మొదటి పేజీ తరువాయి

దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కుల మతాలకు అతీతంగా భక్తులు పాల్గొనడం ప్రత్యేకతగా చెప్పవచ్చని తెలిపా రు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఉరుసు మహోత్సవం అత్యంత వైభవంగా కొనసాగిందని ఆయన తెలియజేశారు. అనంతరం నిర్వహించిన తీర్థ ప్రసాదాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## చంద్రబాబును గెలిపించండి...

మొదటి పేజీ తరువాయి

నిత్యవసర వస్తువులు ఏ ధరలు ఉన్నాయి ప్రస్తుతం ఉన్న ధరలు పోల్చుకుంటే ముఖ్యమంత్రి ఎవరు ఉంటే బాగుంటుందో మీకే తెలియాలి గమనించండి అభివృద్ధికి ఓటు వేయండి డబ్బుకు విలువద్దండి నిజమేనా నాయకున్ని ఎన్నుకోండి మీ పిల్లలు భవిష్యత్తు మీ చేతిలో ఉంది అంటూ ప్రచార కార్యక్రమం సాగించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, బీసీ సెల్ కన్వీనర్ మధురాజు, బిసి వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల నాగ శేఖర్, దడియాల ఆది, ఎస్సీ సెల్ కన్వీనర్ గండికోట లక్ష్మణ్ శేఖర్ నాయుడు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

### ప్రభుత్వ ఆస్తుల నుండి వచ్చే సంపదంత కుబేరులకు ధారాధత్వం చేస్తున్న బిజెపి

### రాష్ట్రంలో జగన్ అరాచక పాలనకు చమర గీతం పాడాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేవరగుడి జగదీష్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గుంతకల్లు సిపిఐ కార్యాలయం ముందు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి గోవింద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్లు పాల్గొని పతాకావిష్కరణ చేసి కేక్ కటింగ్ నిర్వహించి, రాష్ట్ర పార్టీ తరఫున ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సుదీర్ఘ చరిత్ర భారత దేశంలో ఏ పార్టీకి లేదని కాంగ్రెస్ పార్టీ కూడా 100 సంవత్సరాలు దాటింది అని చెప్పుకుంటారు గాని కాంగ్రెస్ పార్టీ అనేది ఒక రాజకీయ పార్టీగా పేరు పెట్టలేదు. స్వతంత్ర ఉద్యమం మునుపు అన్ని శక్తులని కలుపుకొనడానికి కాంగ్రెస్ అనే పేరు పెట్టి బ్రిటిష్ వారితో పోరాడాలని ఆ సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది స్వసంత్రం వచ్చిన వెంటనే కాంగ్రెస్ను రద్దు చేయాల కానీ కాంగ్రెస్ రద్దు చేయకుండా ఆ పేరు పైనే చలామణి అవుతున్నారు, కానీ భారత కమ్యూనిస్టు పార్టీ అలా కాదు 1925 సంవత్సరంలో డిసెంబర్ 26వ తేదీన ఆవిర్భవించింది, అక్టోబర్ 31న విప్లవస్ఫూర్తితో ఈ యొక్క ఆవిర్భావం జరిగిందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, ప్రభుత్వ ఆస్తుల నుండి వచ్చే సంపదంత కుబేరులకు బిజెపి ధారాధత్వం చేస్తుందన్నారు. రాష్ట్రంలో జగన్ అరాచక పాలనకు చమర గీతం పాడాల్సిన అవసరం కూడావచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజ కవర్గ కార్యదర్శి బి మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రూరల్ కార్యదర్శి రాము రాయల్, రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ప్రజలనాటి మండల జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ప్రసాదు, జన సేవాదళ్ రాష్ట్ర ఇన్స్ట్రక్టర్ మురళి, కృష్ణ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ నాయక్, వినోద్, ఏఐవైఎఫ్ నాయకులు నందు సిపిఐ నాయకులు దౌలా, నూర్ మహమ్మద్, ఆటో శివ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆడుదాం ఆంధ్ర...ఇది అందరి ఆట

మొదటి పేజీ తరువాయి

కార్తిక్ గతంలో రాష్ట్ర స్థాయిలో నైపుణ్యాన్ని కనబరిచినం దుకు సన్మానించి బహుమతులు అందజేశారు.రూ. కోటి నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజశింగనమల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి చెరువు పాత మరువ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భూమి పూజ చేశారు.

రూ.16 లక్షలు ఖర్చుతో వైయస్సార్ డిజిటల్ లైబ్రరీమండల కేంద్రంలోని వైకేపి కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ డిజిటల్ లైబ్రరీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. వర్క్ ఫ్రం హెూం చేసుకొనే ఐటీ ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలు, విద్యార్థులకు ఆన్లైన్, డిజిటల్ క్లాసులు, వారికి అవసరమైన సమాచారాన్ని ఆన్లైన్ డిజిటల్ ద్వారా సేకరించుకోటానికి డిజిటల్ లైబ్రరీలు ఉపయోగపడు తాయన్నారు. జగనన్న ఒకవైపు సంక్షేమ మరోవైపు అభివృద్ధితో ముందుకు సాగుతున్నారని పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి నరసింహరెడ్డి సింగిల్ విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరాంరెడ్డి ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి ఎమ్మార్వో ఈశ్వరమ్మ ఎంపీడీవో నిర్మల కుమారి కంచిరెడ్డి భాస్కర్ రెడ్డి డాక్టర్ శివ శంకర్ రెడ్డి బొమ్మన భాస్కర్ రెడ్డి నాగవర్ధన్ రెడ్డి వైస్ ఎంపీపీ విజయ ఏపీఎం నారాయణస్వామి ఎంఈఓ నరసింహారాజు ఎన్ వి నారాయణ వెంకటేష్ నాయక్ రవి నాయక్ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, మండల అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గార్లదిన్నెలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :**మండలం కేంద్రం లో ని కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమంని అనంతపురం మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ కణంపల్లి నరేంద్ర రెడ్డి, సర్పంచ వరకూటి సుబ్బమ్మ ప్రారంభించారు.



అనంతరం మండల కన్వీనర్ కనంపల్లి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో సంక్రాంతి అంటే కోడి పందేలు గుర్తుకు వచ్చేవి అన్నార్ను. ఈసారి జగనన్న “ఆడుదాం ఆంధ్ర” అంటున్నాడు. క్రీడలతో పిల్లలు ఆరోగ్యాన్ని మెరుగుపడతాయనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతపురం మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణరెడ్డిడి మాట్లాడు తూరీ క్రీడల వల్ల మానసిక వికాసం కలుగుతుంది. సోదర భావం పెరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఒక మంచి కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, ఈఓఆర్డి వెంకట లక్ష్మమ్మ, పంచాయత్ సెక్రటరీ రవిచంద్ర నాయకుల అధికారులు పాల్గొన్నారు.

## నేడే అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని అశోక్ నగర్ హరిహర దేవాలయం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప అన్నదాన సమితి ఆధ్వర్యంలో నేడు సాయంకాలం 5 గంటలకు అయ్యప్ప స్వామి గ్రామోత్సవం,కన్యకలు మహిళలచే జ్యోతుల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు హరిహరపుత్ర అయ్యప్ప అన్నదాన సమితి సభ్యులు రాజా రమేష్ స్వామీ,ఆకుల రాఘవేంద్ర స్వామీ మంగళవారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ గ్రామోత్సవం హరిహర దేవాలయం నుండి ప్రారంభమై, అశోక్ నగర్ బ్రిడ్జి, అంబేద్కర్ భవన్ మీదుగా విద్యుత్ నగర్ సర్కిల్, హరిహర దేవాలయం కు ముగియును. మండల పూజ పడిపూజ అనంతరం అయ్యప్ప స్వామి మాలధారణలతో పాటు అన్ని మాలాధార స్వామికి భిక్ష ఏర్పాటు చేయడమైనది. అయ్యప్ప స్వామి మాలాధారులు భక్తాదులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ గ్రామోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వెంకటేష్ గురు స్వామి, సాయి నారాయణ స్వామీ, కేశవ స్వామి,నాగేంద్ర స్వామీ,ఆదిరెడ్డి స్వామీ, లక్ష్మీనారాయణ స్వామీ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ సిద్దాపురంలో ప్రారంభమైన ‘ఆడుదాం ఆంధ్ర’

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ మండలం పరిధిలో హెచ్ సిద్దాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో ‘ఆడుదాం ఆంధ్ర’ కార్యక్రమాన్ని మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ భోజరాజు నాయక్, మండల ఎంపీపీ ఎమ్ పవిత్ర వన్నూరు స్వామి, మండల జడ్పిటిసి హసీనాబాను, మండల కన్వీనర్ ఎం.వన్నూరు స్వామి, గ్రామ సర్పంచ్ రుద్రేశ్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఎం వన్నూరు స్వామి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 40 రోజుల పాటు నిర్వహిస్తున్న మెగా క్రీడా పోటీలను అధికారులు, క్రీడాకారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు ఓబులాపురం మల్లికార్జున, వైస్ ఎంపీపీ బళ్లారి లింగప్ప, ఎంపీడీవో భాస్కర బాబు, డిప్యూటీ తహసిల్దార్ బసవ కుమార్, మండల వైసీపీ నాయకులు మైనారిటీ రహమతుల్లా, గోవర్ధన్, గవిసిద్ధ తరితదులు పాల్గొన్నారు.

## పోటీలను ప్రారంభించిన ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి



అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి క్రీడా మైదానంలో మంగళవారం ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, పట్టణ కన్వీనర్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. అనంతరం ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి వైఎస్ఆర్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలని విధంగా ఎంతోమంది క్రీడల్లో రాణించినవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే వారికి రాబోయే రోజుల్లో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ కన్వీనర్ శివారెడ్డి, బూత్ కన్వీనర్ ఆర్ సి వెంకటరామిరెడ్డి, నాగేష్, వైస్ ఎంపీపీ మహేష్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలకు భారీ స్పందన



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో షాది ఖానా నందు మంగళవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 220మంది వైద్య పరీక్షలు చేయించుకోక అందులో 77 మందికి ఆపరేషన్ కొరకు ఎంపికయ్యారు. వీరికి బెంగుళూరు శంకరానంద హాస్పిటల్ వారి వైద్య పరీక్షలు చేసి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. అనంతరం లైన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు తిరుపతి నాయుడు అధ్యక్షురాలు శాంతి ప్రియ మాట్లాడుతూ ఈ లైన్స్ క్లబ్ లో పనిచేయడం మేము చాలా గర్వంగా ఉన్నామన్నారు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో చాలామందికి స్వార్థం ద్వేషం ఉన్న ఈ సమాజంలో లైన్స్ క్లబ్ సేవ చేయడానికి సమస్త స్థాపించి సేవ చేస్తున్నందుకు అందులో మేము కూడా భాగస్వాములై ఉన్నందుకు మేము చేసుకున్న పూర్వజన్మ సుకృతం అన్నారు. ఏది ఏమైనా రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు కూడా చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి, లైన్స్ క్లబ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పార్టీ కోసం ప్రాణం ఉన్నంత వరకు పనిచేస్తాం



అనంతపురం, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని ఉద్దేశంతో భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూట్ అనే పేరుతో శ్రీకారం చుట్టిన సంగతి అందరికీ తెలిసినదే. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ మన రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మనతోపాటు మన రాష్ట్రం బాగుపడడమే గాక యువతకు మహిళలకు రైతులకు అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టారు మనమందరం కలిసికట్టుగా పని చేయాలని జితేంద్ర గౌడ్ కుటుంబ సభ్యులు కార్యకర్తలకు తెలియజేస్తూ మా కుటుంబం మీకోసం తెలుగుదేశం పార్టీ కోసం ప్రాణం ఉన్నంతవరకు పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మతేజ గౌడ్, రామ్ తేజ్ గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ షేక్షావలి, మండల ప్రధాన కార్యదర్శులు వడ్డే శివ, పల్లె శ్రీనివాసులు, రాజేష్ నాయక్, వడ్డే ఆనంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్ర' క్రీడను ప్రారంభించిన వైసిపి నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లే గ్రౌండ్లో మంగళవారం ఆడదాం క్రీడ కార్యక్రమాన్ని వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఎంపీడీవో లక్ష్మీనారాయణ మరియు మండల అధికారులు ప్రారంభించారు. యువకుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు వారిలో పట్టుదల ప్రోత్సాహం మరియు వారి గొప్పతనం మనం తెలుసుకోవాలంటే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో అవసరమని నాయుడు అన్నారు. తొలిత క్రీడాకారులతో నీతి నిజాయితీతో క్రీడలు నిర్వహిస్తామని వారు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు బ్యాటింగ్ తో ప్రారంభించారు. ఇందులో ఈవో ఎర్రి స్వామి, వైసీపీ నాయకులు కాసా చంద్రమోహన్, అవుకు నాగరాజు, రామ్మోహన్, బాల పెద్ద తిరుపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ల సమ్మెకు మద్దతు

### టిడిపి మాజీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, జనసేన నాయకులు మంజునాథ్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడి సమ్మెకు టిడిపి మాజీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, రాయదుర్గం జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ మంజునాథ్ మద్దతు పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గడిచిన 15 రోజులుగా పోరాడుతున్న అంగన్వాడీ సిబ్బందికి ఆదినుంచి టిడిపి పార్టీ మద్దతు ప్రకటిస్తుందని వైఎస్ఆర్సిపి పార్టీ తప్ప మిగిలిన పార్టీలన్నీ పోరాటానికి బాసటగా నిలుస్తున్నాయని అంగన్వాడి కోరికలు చాలా సమంజసమైనవి, ప్రభుత్వం తీర్చవలసినవి, తీర్చగలవి. అయినా ఎందుకో ప్రభుత్వం మొండి పట్టుదలతో, మా మీద తిరుగుబాటు చేస్తారా మమ్మల్ని ఎదురిస్తారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్లకు ఎక్కుతారా అన్న అహంకార భావనతో ఈ ప్రభుత్వం అంగన్వాడీలను ప్రభుత్వం పట్టించుకోకుండా ఉంది. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజల అవసరాలను తీర్చేవారు ప్రజల ఆలోచనలు వారి అభిప్రాయాలను గౌరవించేవారుగా ఉంటారు. కానీ మన దురదృష్టవశాత్తు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని అటువంటి నిరంకుశ పాలనలో అంగన్వాడీలు కూడా 15 రోజులుగా సమ్మె చేస్తున్న వీరుని పట్టించుకున్న పాపన్న పోలేదని ,వాళ్ళ అడుగుతున్నది ఏమిటి మినీ సెంటర్లో మెయిన్ సెంటర్ గా మార్చాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఏవైతే చెప్పాడో అవే వారు అడుగుతున్నారనిపక్క రాష్ట్రం కన్నా ఎక్కువ వేతనం ఆంధ్రప్రదేశ్ లో ఇస్తామన్నారు. కానీ వేతనం తప్ప మిగతావన్నీ మాట్లాడదాం రండి అని ప్రభుత్వం చర్చలకు పిలుస్తున్నది నేను ఒకటే అడుగుతున్న జీతం పెంచమని అంగన్వాడీలు డిమాండ్ చేస్తుంటే వేతనం పెంచుట తప్ప మిగిలిన వాటిని మాట్లాడతాం రండి అనడం ఏమిటని, వారికి ఏమి ఉపయోగం ఉంటుందని. ఈ ప్రభుత్వం ప్రజలన్నా, ప్రభుత్వ ఉద్యోగులన్న బాధ్యత లేకుండా ప్రవర్తిస్తుందని, దీనిని పూర్తిగా మేము ఖండిస్తున్నామని వీరు సమ్మెకు వస్తున్న ఆదరణ మద్దతు చూసైనా ఈ ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేము డిమాండ్ చేస్తున్నామని ఇప్పటికే మా టిడిపి పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిందని మేం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నేతృత్వంలో మీ న్యాయమైన కోరికలు తీరుస్తామని జనసేన టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, బాలాజీ, మనోహర, ఎర్రి స్వామి, టిడిపి కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పులకుర్తిలో 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం



డి.హిరేహల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదేశాలు మేరకు, మండల పరిధిలోని పులకుర్థి గ్రామ సచివాలయం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర , గ్రామ రెవిన్యూ అధికారి పెద్దన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల బిసి సెల్ అధ్యక్షుడు చంద్ర మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. ఆటలు ఆడటం వల్ల గ్రామస్థాయిలో క్రీడలు ఎంతో అవసమని ఆణిముత్యాల గ్రామస్థాయి క్రీడాకారులను లాంటి ఆటగాళ్లను వెతికి దేశానికి అందించే ఉదేశ్యం అని స్పష్టం చేశారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహించేందుకు తొలిసారిగా 'ఆడుదాం ఆంధ్రా' అనే క్రీడా మహొత్సవాన్ని సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీరంగారెడ్డి, కాలువ తిమ్మరెడ్డి, జంభన్న, కాలువ నారాయణ, నాగరాజు, పరమేష్, శేకన్న. లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### - అంగన్వాడి సెక్రటరీ లీడర్ గోవిందమ్మ, అనురాధమ్మ



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ చేపడుతున్నటువంటి నిరవధిక సమ్మె 15వ రోజు సందర్భంగా సిఐటియు నాయకులు మరియు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమ్మె పట్ల స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరమని ఆవేదనను వ్యక్తం చేశారు. స్వయాన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అంగన్వాడి వర్కర్లను ఈ విధంగా ఇబ్బందులకు గురిచేయడం ఏంటని ప్రశ్నించారు. అంగన్వాడి వర్కర్ల చేస్తున్నటువంటి సమ్మె పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి మా సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరారు.ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్పందించి మా సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని రానున్న రోజుల్లో మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ రూప, లలిత, యూనియన్ నాయకులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ లోకేష్, మండల నాయకులు, ఎం మల్లికార్జున, మండలం అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీ కార్యకర్తల సమ్మె

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని గత పది రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు హెల్ప్ యునర్లు సమ్మెను కొనసాగించారు. మంగళవారం కూడా సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో ఈ సమ్మెను కొనసాగించి మా సమస్యలు మా డిమాండ్లు తీరేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్వాడీ కార్యకర్తలు తెలిపారు.

## కాదలూరులో 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : డి హిరేహాల్ మండలం పరిధిలోని కాదలూరు క్రికెట్ మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గోడిసిలపల్లి గ్రామంలో గల టీం 01 వర్సెస్ టీం 2 క్రికెట్ లీగ్ లను, మంగళవారం కాదలూరు గ్రామంలో గల క్రీడా మైదానంలో ప్రారంభించడం జరిగింది. అనంతరం క్రీడాకారులు పరిచయం చేసుకొని, కాసేపు మ్యాచ్ ను తిలకించి నిర్వాహకులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా మండల నాయకులు అందరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారుల నైపుణ్యతను వెలిగి తీయాలనే ఉద్దేశంతో ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఈ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, దేహ దారుద్యత పెంపొందించుకోవాలని తెలిపారు. గెలుపు ఓటములు క్రీడాకారులు సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, కాదలూరు సర్పంచ్ హనుమంతరెడ్డి, దొడగట్ట సర్పంచ్ పెద్ద ఆంజనేయ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గోడిసిలపల్లి క్రీడాకారులు, వైసీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కదిరి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామిని మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ దర్శించుకు న్నారు. జిల్లా జాయిం ట్ కలెక్టర్ గా బాధ్య తలు చేపట్టి కదిరి పర్యటనకు రావడం జరిగింది. జాయింట్ కలెక్టర్ రాక సందర్భంగా ఆలయ కమిటీ ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆల యంలోని స్వామివారి ప్రత్యేక పూజలలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. పూజలు అనంతరం జేసీ కి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి వెంట కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, అంజన్నప్ప రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో తొలిసారిగా గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 47 రోజుల పాటు నిర్వహించనున్న మెగా క్రీడా పోటీలను, ఆడుదాం ఆంధ్ర క్రీడ సంబరానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపిడిఓ, ఎంపిపి, మున్సిపల్ చైర్ పర్సన్ భవాని, వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, మై మూన్, పట్టణ మరియు మండల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు ,ఇంచర్జ్ లు కోఆప్షన్ సభ్యులు, అధికారులు, క్రీడాకారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పాటిల్ శ్రీనివాసులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కురుబ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గుత్తి రోడ్డులోని శ్రీ కనకదాసు కల్యాణ మండపంలో కురువ సంఘం సమావేశం నిర్వహించారు. శ్రీ భక్త కనకదాసు కళ్యాణ మండపం నందు రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగింది. రాష్ట్ర కమిటీకి 123 మందిని ఎన్నుకొని వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి జిల్లాల అధ్యక్షులు హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందులో భాగంగా బెలుగుప్ప గ్రామానికి చెందిన కురబ పాటిల్ శ్రీనివాసులను కురువ సంఘం రాష్ట్రకార్యదర్శి నియమించడం జరిగింది. అనంతరం రాష్ట్ర కురుబ సంఘం కార్యదర్శిగా ఎన్నికైన శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర కురుబల ఐక్యతకు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్ర'..

### ఎంపీడీవో బ్యాటింగ్ తో ప్రారంభమైన క్రీడాపోటీలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మంగళవారం నాడు మండల వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో తహశీల్దార్ విజయకుమారి, జడ్పిటిసి రాధాస్వామి, ఎంపీపీ కమలా నాగరాజు, ఎంపీడీవో లక్ష్మీనరసింహ, సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, ఎస్సై వెంకటస్వామిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది యువకుల్లో దాగి ఉన్న క్రీడానైపుణ్యాలను బయటకు తీసేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటినుండి జనవరి 8 వరకు మండలంలో 16సచివాలయాల పరిధిలో జరిగే క్రీడాపోటీలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఒక్కొక్క క్రీడా నుండి ఒకొక్క టీంలను ఎంపికచేసి మండల, జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ పోటీలలో జడ్పీటీసీ రాధస్వామి జ్యోతి ప్రజ్వలచేయగా, ఎంపీడీవో జి.లక్ష్మీనరసింహ, ఏంఈఓ తిప్పేస్వామిలు క్రికెట్ బ్యాటింగ్ చేస్తూ క్రీడలను ప్రారంభించారు. పలువురు క్రీడాకారులు క్రీడలను మొదటి రోజు ఆడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తిప్పేస్వామి, వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, వైస్ ఎంపీపీ శ్రీలక్ష్మిఅజయ్ బాబు, మాజీ జడ్పీటీసీ రాజగోపాల్, ఎంపీటీసీ గంగమ్మ హనుమంతరాయుడు, వార్డ్ నెంబర్ మంజునాథ్, ఏస్ఎంసి చెర్మెన్ లక్ష్మణమూర్తి, ఎంపీటీసీ ఈరన్న, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, సచివాలయ మరియు పాఠశాల సిబ్బంది, క్రీడాకారులు గ్రామ పెద్దలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అన్నదానం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి లోని ప్రభుత్వ వైద్యశాలలో ఆలూరి సేవా ట్రస్ట్ ఆధ్వర్య ంలో మంగళవారం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలతో పాటు అనేక మంది ప్రజలకు ట్రస్ట్ సభ్యులు కళింగ కృష్ణ ప్రభుత్వ వైద్యాధికారిని అనూషా లు అందించారు.



## ఎమర్జెన్సీ పేరుతో రోగులకు వైద్యం చేయని

# డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో డెలివరీ పేషెంట్లకు ఇతర రోగులకు ఎమర్జెన్సీ పేరుతో వైద్య సేవలు అందించకుండా డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా దుర్మార్గంగా వ్యవహరించడం జరుగుతుందని మంగళవారం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా 60 అడుగుల రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్ మీదగా ప్రభుత్వ ఆసుపత్రి గేటు వరకు కొనసాగి అక్కడ ప్రభుత్వ డాక్టర్లకు వ్యతిరేకంగా ధర్నా చేయడం జరిగినది. తర్వాత ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌కు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామిరెడ్డి కాలనీకి చెందిన డెలివరీ పేషెంట్ షేక్ షహనా బేగం 23/12/2023 తేదీన ఉదయం డెలివరీ నొప్పులు వస్తున్నాయని ఆసుపత్రికి వస్తే అక్కడ ఉన్న సిబ్బంది హాస్పిటల్లో డాక్టర్లు లేరని ఈమెకు ఎమర్జెన్సీగా ఉన్నదని భయపెట్టి ఒత్తిడి చేసి ప్రైవేట్ నర్సింగ్ హోమ్లకు వెళ్లండి మీ దగ్గర డబ్బులు లేకపోతే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని అంబులెన్స్ ఇచ్చి పంపించినారు. దారిలో ఉరవకొండ దగ్గర అంబులెన్స్ లో నార్మల్ డెలివరీ కావడం జరిగినది. వెంటనే అంబులెన్స్ సిబ్బంది ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈమెను అడ్మిట్ చేయించడం జరిగినది. షేక్ షహనా బేగం క్రమం తప్పకుండా ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రి లో గైనకాలజిస్ట్ డాక్టర్ సుజాత దగ్గరే చూపించుకుంటూ ఉన్నది. కానీ ఈమెకు ప్రభుత్వ హాస్పటల్ నందు డెలివరీ చెయ్యలేదు. నిరుపేదల డెలివరీ పేషెంట్లకు, డబ్బులు లేని వారికి ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సేవలు అందకుండా ఉన్నాయి. కావున దయచేసి పేదల మీద దయ ఉంచి పై సంఘటనకు కారకులైన వారి మీద ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి వారి మీద చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రిలో డెలివరీ పేషెంట్లకు ఇతర రోగులకు ఎమర్జెన్సీ పేరుతో ఇతర ప్రాంతాలకు రెఫర్ చేయకుండా ఇక్కడే మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, ఐఎఫ్‌టియు గుంతకల్లు డివిజన్ కమిటీ అధ్యక్షులు శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు దేవేంద్ర, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ప్రగతిశీల మహిళా సంఘం ఆశాభి, పట్టణ కార్యదర్శి మాబ్బూనీ, పట్టణ పేదల సంఘం కార్యదర్శి జిలాన్, ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు భాష, జానయ్య, ప్రతాప్, రామకృష్ణ నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా "ఆడుదాం ఆంధ్ర" క్రీడా సంబరాలు

మొదటి పేజీ తరువాయి

క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసుకుంటూ ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఎంతో ఉత్సాహంగా క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడల్లో మంచి క్రీడాకారుల జిల్లాలో ఉన్నారని, ఉత్సాహముండి పాల్గొనాలనుకునే ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో పాలుపంచుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్లు అయిపోయాయనే అనుమానం అక్కర్లేదని, ఈ పోటీల్లో స్పాట్ రిజిస్ట్రేషన్లు కూడా ఉన్నాయని, ఈ కార్యక్రమం నిర్వహించే అన్ని రోజుల్లోనూ రిజిస్ట్రేషన్లు ఓపన్ గానే ఉంటాయని, 24/7 రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చున్నారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి గత కొన్ని రోజులుగా గ్రౌండ్లను గుర్తించి వాటిని క్రీడాకారులు ఆడే విధంగా సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. ఐదు రకాల క్రీడలకు సంబంధించిన క్రీడా పరికరాలను కూడా ప్రభుత్వం నుంచి సచివాలయం వారిగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదనంగా క్రీడాకారులను ఉత్సాహపరిచేలా టీ షర్టు, ప్యాడ్స్, ఇతర లాజిస్టిక్స్ ను సిద్ధం చేసుకొని పకడ్బందీగా క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో పాలు పంచుకునేలా చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించారని, ఈ కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద క్రీడా సంబరం అన్నారు.



దేశంలో ఎక్కడా ఇలాంటి పోటీలు జరగలేదని, యువతలో ప్రతిభను బయటకు తీసేందుకు పెద్ద ఎత్తున సచివాలయ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఐదు రకాల క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ క్రీడల ద్వారా మేధాసంపత్తి పెంపొందించేందుకు వీలు కలుగుతుందన్నారు. క్రీడాకారులు పోటీల్లో చక్కగా పాల్గొని జిల్లాకు పథకాలు తీసుకురావాలన్నారు. అంతకుముందు అంతర్జాతీయ క్రీడాకారులైన విశ్వనాథ చౌదరి, జి.రాజేశ్వరిలను ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు శాలువా కప్పి సన్మానించారు. ఈ జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్, మేయర్, తదితరులు బ్యాట్ పట్టి, వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, డిఎస్డిఓ నరసింహారెడ్డి, డిఈఓ నాగరాజు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, పెద్దఎత్తున క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు 'ఆడుదాం ఆంధ్ర' ఒక సోపానం

### 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం ప్రారంభించిన అధికారులు, నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల వ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడా మైదానాలలో మన రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. అనంతరం అధికారులు నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం వారు ప్రతిభను చాటుటకు ఆడదాం ఆంధ్ర ఒక చక్కటి కార్యక్రమము అని, దానితోపాటు క్రీడల వల్ల శారీరిక వ్యాయామం, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని, ఈ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారు వివిధ స్థాయిలను దాటుకుని ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు కూడా తీసుకోవడం జరుగుతుందని, వివిధ క్రీడా సంస్థలతో కూడా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం భాగస్వామ్యముగా ఏర్పడడం జరిగిందని, తద్వారా జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి ప్రతిభవంతులందరికీ ఈ



కార్యక్రమం దోహదం చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక క్రీడాకారుడు కూడా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, పోటీతత్వంతో ఆటలు ఆడాలని కోరారు అనంతరం సర్పంచ్ సాలిబాయి ముఖ్య అతిథిగా పాల్గొనగా మండల స్పెషల్ అధికారి రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, నాయకులు సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, వైస్ సర్పంచ్ పాతన్న, ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి, జాతీయగీతం పాడి, అనంతరం ఆడదాం ఆంధ్ర కార్యక్రమానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. టాస్ ఎగరేసి మ్యాచ్ ప్రారంభించారు మొదటి క్రీడగా క్రికెట్ సచివాలయం 1పరిధిలో బెలుగుప్ప తాండ వర్సెస్ బెలుగుప్ప గ్రామాల మధ్య మరియు సచివాలయం 2 బెలుగుప్ప వర్సెస్ బెలుగుప్పలకు పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసరాలపై నిరసన : బిజెపి జిల్లా అధ్యక్షులు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జి.యం. శేఖర్ అధ్యక్షతన ఎనుములపల్లి గణేష్ సర్కిల్ దగ్గర నుండి కరెంట్ ఆఫీస్ వరకు ర్యాలీ గా బయల్దేరి రాష్ట్ర ప్రభుత్వం కరెంటు బిల్లులు అధిక ధరలు పెంచడం పై కరెంటు చార్జీలు తక్షణమే తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉత్తమ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు సుమతి సురతాని, రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, కత్తి రాజారెడ్డి, మేకల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొండమరాజు, జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, అసెంబ్లీ కో-కన్వినర్ శేషాద్రి నాయుడు, నర్సింహులు , కోశాధికారి సురేంద్రబాబు, పట్టణ అధ్యక్షులు సోకే రామాంజనేయులు, నారాయణ, కళ్యాణ్ మండల అధ్యక్షులు విజయ్ భాస్కర్, చన్నప్ప, మురళి, నాయకులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిపిఐతోనే సమ సమాజ స్థాపన సాధ్యం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్‌లో మంగళవారం శ్రీ వినాయక ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సిపిఐ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ



జెండాను, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గోవింద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో కామ్రేడ్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంక్షమమే ధ్యేయంగా ఎనలేని పోరాటాలు చేస్తూ, బడుగు బలహీన వర్గాలు, కార్మిక కర్షకుల హక్కులు గురించి నిరంతరం పోరాటం చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది సిపిఐ పార్టీ మాత్రమేనని తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో నైతిక హక్కులు పతనం చేసెడి రాజకీయ పార్టీలను నమ్మరాదని హితవు పలికారు. సమసమాజ స్థాపన కమ్యునిస్ట్ పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, బాలచంద్ర, వి వెంకటేశులు, వి నాగరాజు, రామకృష్ణ నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపటి నుంచి కుష్టువ్యాధి గుర్తింపు కార్యక్రమం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 27/12/2023 నుండి 12/01/2024 వరకు జరిగే కుష్ఠ వ్యాధి గుర్తింపు కార్యక్రమంలో భాగంగా ప్రచారానికి సంబంధించిన పోస్టర్లను వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి. దేవి విడుదల చేశారు. మంగళవారం



నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేసిన సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి ఏ దశలో వున్నా మల్టీ డ్రగ్ తెరపి మందులతో పూర్తిగా నయమవుతుందని, ఎవరు భయపడవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కుష్ఠ విభాగం సిబ్బంది డా.గంగాధర్ రెడ్డి, యంఓ. నాగన్న, డెప్యూటీ డెమో త్యాగరాజు, హెచ్ఈఓ సత్యనారాయణ, డిపియంఓ సూర్యప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## కరెంటు చార్జీల పెంపుపై బిజెపి నాయకుల నిరసన

పుట్టపర్తి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచి పేదల నడ్డి విరుస్తోందని బిజెపి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పేర్కొన్నారు.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం పుట్టపర్తిలోని విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఎనుములపల్లి గణేష్ సర్కిల్ దగ్గర నుండి కరెంట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యుత్ బిల్లులు పెంచడం పై ఆందోళన వ్యక్తం చేస్తూ చార్జీలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉత్తమ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు సుమతి సురతాని, రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, కత్తి రాజారెడ్డి, మేకల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొండమరాజు, జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, అసెంబ్లీ కో-కన్వినర్ శేషాద్రి నాయుడు, నర్సింహులు , కోశాధికారి సురేంద్రబాబు, ,పట్టణ అధ్యక్షులు సోకే రామాంజనేయులు, నారాయణ, కళ్యాణ్ మండల అధ్యక్షులు విజయ్ భాస్కర్, చన్నప్ప, మురళి, తదితరులు నాయకులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



రాయదుర్గం టౌన్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన నిరవధిక సమ్మె మొదటి రోజులో భాగంగా రాయదుర్గం పట్టణంలో ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు మరియు ఇంజనీరింగ్ కార్మికులతో స్థానిక వినాయక కూడలి నుండి పాత మున్సిపల్ తరఫున వరకు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి అనంతరం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో బైఠాయించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ప్రతిపక్ష నేత హెూదాలో ఉన్న జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి హెూదాలో ఉన్నప్పుడు పారిశుద్ధ కార్మికులు చేసే పనులు ఎవరు చేయలేరని వారు చేసే పనులకు లక్ష రూపాయలు జీతం ఇచ్చిన తక్కువేనని చెప్పిన ముఖ్యమంత్రి అధికారంలోకి ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఈ డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ నాగరాజు మద్దతు తెలుపుతూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిప్పేస్వామి మల్లేష్ రాము తిప్పేరుద్ర శీన నరసింహులు ఆదిలక్ష్మి సిద్ద, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్సై ఉద్యోగం సాధించిన కానిస్టేబుళ్లకు ఎస్పీ అభినందన




పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ సెల్ లో కానిస్టేబుళ్లుగా పని చేస్తూ ఎస్సై ఉద్యోగం సాధించిన అఖిల్ కుమార్ ను జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ అభినందించారు. అఖిల్ కుమార్ 2020 బ్యాచ్ కు చెందిన వారు. బత్తలపల్లి మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన అఖిల్ కుమార్ సైబర్ విభాగంలో కానిస్టేబుల్ గా పని చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఎస్సై ఉద్యోగాల నియామకంలో ఉద్యోగం సాధించారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేను చేసిన అభివృద్ధిపై రోజు సెల్ఫీ పెడతా: విప్ కాపు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గంలో నేను చేయని అభివృద్ధిపై మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు రోజుకు ఒక సెల్ఫీ ఛాలెంజ్ పెడుతూ విమర్శిస్తున్నారని, తాను కూడా నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధిపై ఇకనుంచి రోజు సెల్ఫీ తీసి ఛాలెంజ్ విసురుతానని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ



రాయదుర్గం నియోజకవర్గం లో కాల్వ శ్రీనివాసులు మంత్రిగా ఉండి ఏం అభివృద్ధి చేశారో, ఇసుక దోపిడీలో ఎంత సంపాదించారో ప్రజలందరికీ తెలుసునన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక కరోనాతో రెండేళ్లు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి అన్నారు. కరోనా సమయంలో రాయదుర్గం నియోజకవర్గంలో అడ్రస్ లేని కాల్వ శ్రీనివాసులు ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కాల్వ శ్రీనివాసులు రోజు ఒక సెల్ఫీ ఛాలెంజ్ పెడుతూ తన అనుకూల పత్రికల్లో వార్తలు రాయించుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తాను ఎమ్మెల్యే గెలిచినప్పుడు నుంచి రాయదుర్గం లో 45 గ్రామాలకు సమస్య పరిష్కరించామని, 58 చెరువులకు నీరు అందించామని తెలిపారు. అభివృద్ధి చేయడం చేతకాని దద్దమ్మ మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, కేవలం తనపై బురద చల్లడమే లక్ష్యంగా ఆరోపణలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. కాల్వ శ్రీనివాసులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన జిల్లా సబ్ జూనియర్ బాల, బాలికల జట్లు

అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ : ఈనెల 23 నుండి 25 వరకు గుంటూరు జిల్లా తెనాలి లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ సబ్ జూనియర్స్ బాల బాలికల విభాగంలో అనంతపురం జిల్లా బాల, బాలికల జట్లు సత్తా చాటారు. రాష్ట్రస్థాయిలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారని జిల్లా యాంట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ సాకే శివశంకర్, టీమ్ మేనేజర్ బి రాజు, పి మహేష్, కోచ్ ఈ రాజు, అభిలాష్ లు అభినందనలు తెలిపారు. హ్యాండ్ బాల్ అసోసియేషన్ కి అండగా నిలిచిన ముక్కోటి అంబికా చారిటబుల్ ట్రస్ట్ అధినేత దంపెట్ల శివకు, ట్రస్టీ మాధవి కు అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.



## ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు సిపిఐ సొంతం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:
ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన ఘనత సిపిఐ సొంతమని ఆ పార్టీ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవం రూరల్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ కృష్ణ రెడ్డి పల్లి గ్రామంలో సిపిఐ జెండా ఎగరవేసి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా, రైతు, కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు. అనంతరం వివిధ కాలనీలో సిపిఐ జెండాలను ఎగరవేశారు. నీలం రాజశేఖర్ రెడ్డి కాలనీలో బి కేశవరెడ్డి, సదాశివన్ కాలనీలో శ్రీకాంత్, రావి నారాయణరెడ్డి కాలనీలో ఏం రమేష్, ఐజి నగర్, సోమల దొడ్డిలో నరేష్, తదితరులు జెండాలను ఎగరవేశారు.



# ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర..

**-మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి**
**మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర (ఇది అందరి ఆట) అనే కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని బిఎస్సార్ మున్సిపల్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో వాలీబాల్ క్రీడలు, తదుపరి రేగాటిపల్లి రోడ్డు జీవానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మహిళల కోకో క్రీడలను వారు ప్రారంభించారు. తొలుత క్రీడాకారులతో పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ కా చర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ ఈ క్రీడలు ఈ నెల 26 నుండి ఫిబ్రవరి 10 వరకు 47 రోజులు పాటు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్ డబుల్స్ అనే క్రీడలు నిర్వహించబడును అని తెలిపారు. నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.నాడు జరిగిన వాలీబాల్ క్రీడా పోటీల్లో మారుతీ నగర్ సచివాలయ పరిధిలోని వారిలో ఏ- టీం, బి. టీం తల పడగా ఏ- టీము.. నాగరాజు విజేత అదేవిధంగా కోకో మహిళల క్రీడా విభాగంలో 15వ వార్డు పరిధిలో ఏ, సి టీములు తలపడగా ఏ. టీం విజేత కావడం, తదుపరి బి, డి టీములు తలపడగా డీ. టీం విజేత కావడం జరిగిందన్నారు.ఈ క్రీడలు గ్రామ/ వార్డు సచివాలయ పరిధిలో ఈనెల 26 నుండి జనవరి 9 వరకు, మండల స్థాయిలో జనవరి 10 నుండి 23 వరకు, నియోజకవర్గ స్థాయి జనవరి 24 నుండి 30 వరకు. జిల్లాస్థాయి జనవరి 31 నుండి ఫిబ్రవరి 5 వరకు, రాష్ట్రస్థాయి పోటీలు ఫిబ్రవరి 6 నుండి 10వ తేదీ వరకు ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని తెలిపారు. కావున ఇటువంటి క్రీడా కార్యక్రమాలను ఆసక్తి గల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి,వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, శారద, జిలాన్ భాష పెనుజూరు నాగరాజు, పీఈటీలు లక్ష్మీనారాయణ లక్ష్మీపతి, హెచ్ఎం రాంప్రసాద్, ఎంఈఓ. గోపాల్ నాయక్, జీవానంద కరస్పాండెంట్ రాధాకృష్ణ, జాయి కలందర్, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో తొలిసారిగా గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 47 రోజుల పాటు నిర్వహించనున్న మెగా క్రీడా పోటీలను మంగళవారం గుంటూరు జిల్లా నల్లపాడులో లాంఛనంగా సీఎం వైయస్ జగన్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పెనుకొండలోని ప్రభుత్వ పరిటాల డిగ్రీ కాలేజీలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎమ్మెల్యే శంకర నారాయణ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలైన గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యం. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఆటల్లో ప్రతిభ ఉన్న వారిని మరింత సానపట్టేందుకు అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని, 47 రోజుల పాటు ఊరూరా జరిగే పోటీలు అందరూ పాల్గొనే ఓ గొప్ప క్రీడా పండుగ అని, ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే ఓ మైలురాయి గా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్, ఎంపీపీ జడ్పిటిసి మండల మరియు టౌన్ కన్వీనర్లు, ఎంపీటీసీలు, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, కో-ఆప్షన్ సభ్యులు, సింగిల్ విండో సభ్యులు, వైఎస్ఆర్సీపీ ముఖ్యనాయకులు, జెసిఎస్ కన్వీనర్లు, పెనుకొండ సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన జడ్పిటిసి, వైసిపి నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, వైఎస్సార్సిపి సీనియర్ నాయకులు ఎం శ్రీనివాస్ కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు రాయలసీమ జిల్లాలో ఎస్టీ గిరిజనులకు తగిన ప్రాధాన్యత కలిపించవలసిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా ఏదైనా నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా జయరామ్ నాయక్ ను పరిశీలించ వలసిందిగా కోరడం జరిగింది. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. పర్యటనలో భాగంగా పెనుకొండ అబ్జర్వర్ తలుపుల పల్లి బాబు రెడ్డిని, మాజీ టీటీడీ బోర్డ్ సభ్యులు పోకల అశోక్ కుమార్ని కలవటం జరిగింది.

## సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు సాగిస్తాం

**- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ**

**రామగిరి మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా రామగిరి మండలం లో అంగన్వాడీల సమ్మెకు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి రమణ మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జేవి రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం వలన రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు సిఐటియు ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నారని ,వారి సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చొరవ చూపనందున మీరు అందరూ పట్టువదలని విక్రమార్కులాగా సమ్మె నిర్వహించాలని ఆయన వారికి పిలుపునివ్వడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థకు కేటాయించాల్సిన బడ్జెట్ను ప్రతి సంవత్సరం తగ్గిస్తూ ఆ వ్యవస్థ నిర్వీర్యం చేయడానికి పూనుకున్నాదని, రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన హామీలు నిలబెట్టుకోలేదని సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిం చాలని, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని శ్రీశ్రీ గారు చెప్పారని అదే తరహాలోనే అందరూ పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునివ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రామగిరి మండల కార్యదర్శి పోలేపల్లి ముత్యాలప్ప పాల్గొన్నారు.



## కాలేజీ విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగించిన జిఆర్పి పోలీసులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** డివిజన్ పరిధిలోని కనగానపల్లికి చెందిన గుజ్జల మహేష్ అనే కాలేజీ విద్యార్థి, తను కాలేజీకి వెళ్లలేదని తండ్రి మందలించడంతో క్షణికమైన ఆవేశంలో ధర్మవరం రైల్వే స్టేషన్ కు చేరుకొని, ప్లాట్ఫారం నందు తూచ్చాడుతుండగా, ధర్మవరం జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ షణ్ముఖనంద రెడ్డి విధులలో భాగంగా ఆ బాలుని గమనించారు. తదుపరి ఆ బాలుని వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకొని, తల్లిదండ్రుల పైన అలిగి రావడం మంచి పద్ధతి కాదని తెలుపుతూ, హ్యూమన్ ట్రాఫికింగ్ అనే వాటిపై అవగాహన కల్పించి, తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించి అప్పగించడం జరిగిందని షణ్ముఖనంద రెడ్డి తెలిపారు.

## మన రక్తదానం మరొకరి ప్రాణ దానం

**- కన్నా వెంకటేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణ్ దుర్గం చెందిన నాగవేణి అనే చిన్నారికి డెంగ్యూ జ్వరం రావడం వలన అనంతపూర్ లో మెడికేర్ ఒక ప్రైవేట్ హాస్పటల్ అడ్మిషన్ అయినారు వారికి అత్యవసరంగా ఎస్ డి పి (తెల్ల రక్త కణాలు ) కావాలని వైద్యులు తెలుపగా సోషల్ మీడియా ద్వారా తెలిసిన వెంటనే ధర్మవరం నుంచి అనంతపురం దీపు బ్లడ్ బ్యాంక్ వెళ్లి 39 వ సారి ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు రక్త బంధం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాదాపు మెగా రక్త శిబిరాలు మరియు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా 4000 మందికి పైగా రక్తదానం చేయడం జరిగిందని తెలపడం జరిగింది అలాగే ప్రస్తుతం చలికాలం వలన డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ఎక్కువగా రావడం వలన చాలామంది చిన్నారులు ప్లేట్లెట్స్ డౌన్ అవ్వడం వలన హాస్పటల్ అడ్మిషన్ అవుతున్నారు వాటికి యువత అందరూ రక్తదానం చేయాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగవేణి కుటుంబ సభ్యులు బ్లడ్ బ్యాంకు సిబ్బంది పలుగురు కన్నా వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## రాప్తాడులో ప్రారంభమైన 'ఆడుదాం ఆంధ్ర'



**రాప్తాడు, మేజర్ న్యూస్ :** రాప్తాడులో 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంను వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ జుటూరు శేఖర్, వైఎస్ఆర్సీపీ నాయకుడు సాకే చంద్ర లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రికెట్ మరియు ఖో ఖో ఆడి అలరించారు. ఖో ఖో మరియు కబడ్డీ క్రీడాకారులకు టీ షర్టులు బహూకరించారు. అంతకుముందు ఆటగాళ్లతో ప్రతిజ్ఞ చేయించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమం దేశ చరిత్రలోనే ఓ మైలురాయి అని, వ్యాయామం వల్ల మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యకరంగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి క్రీడాకారులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరుసుకు విచ్చేసిన భక్తాదులకు భోజన వసతి

**- టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఏర్పాటు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ పెనుకొండ పట్టణ కేంద్రంలో 751వ బాబయ్య స్వామి ఉరుసు సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి సవితమ్మ వెంకటేశ్వరరావు విచ్చేసిన భక్తాదులకు గత 12 సంవత్సరాలుగా భోజన వసతిని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న హెచ్పి పెట్రోల్ బంకు వద్ద దూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేసి అదేవిధంగా పెనుకొండ పట్టణంలో ట్యాంకర్ ద్వారా ఉచిత మంచినీటి సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణ కేంద్రంలో మునిసిపల్ పరిధిలోని వర్కర్స్, డ్రైనేజీ, ఇంజనీరింగ్ కార్మికులు నిరవధిక సమ్మెలో భాగంగా పుట్టపర్తి గ్రామపంచాయతీ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా నిరవధిక సమ్మె ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ సమ్మె సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మి నారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా కార్యదర్శి పెడపల్లి బాబా మాట్లాడుతూ మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలియజేస్తున్నాం మా సమస్యలు పరిష్కరించ కుంటే ఇంకా ఉద్ధీకరం చేస్తామని నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మరియు మున్సిపల్ కార్మికులు, నాగార్జున, వెంకటేష్, గోవింద్, రామయ్య, పెద్దన్న, ఇంజనీరింగ్ కార్మికులు రమణ, సత్యం, గణేష్, మరియు పుడ కార్మికులు నాగరాజు, నాగభూషణం, నరసింహులు, సమస్యలను పరిష్కారం చేసేంతవరకు సమ్మె కొనసాగిస్తామని మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు తెలిపారు.

## క్రీడా నైపుణ్యం పెంపొందించడానికి ఆడుదాం ఆంధ్ర : ఎంపీపీ



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని బుక్కపట్నం మండల అధ్యక్షుడు ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మరియు జడ్పిటిసి గోవర్ధన్ రెడ్డి ఎమ్మార్వో కరుణాకర్ ఎంఈఓ గోపాల్ నాయక్ వైస్ ఎంపీపీ పతాంజలి తదితర అధికారులతో కలిసి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాభివృద్ధిని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని 47 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఆసీనులై క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు జగనన్న ప్రవేశపెట్టిన క్రీడాభివృద్ధి పెంపొందించడానికి ఆడదాం ఆంధ్ర క్రీడాకారులలో ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు మండల స్థాయిలో ఉన్న ప్రతి ఒక్క ఆటగాడు తన నైపుణ్యం పెంపొందించుకొని రాష్ట్రస్థాయి అటల పోటీలో అభివృద్ధి చెంది మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోవర్ధన్ రెడ్డి అగ్రిగోల్డ్ చైర్మన్ చౌదరి ఎంఈఓ గోపాల్ నాయక్ ప్రభుత్వ బాలల ఉన్నత పాఠశాల హెచ్ఎం భాస్కర్ రెడ్డి ఈఓఆర్డి ఇంద్ర బాల కళాశాల పీడీలు వ్యాయామ ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లాంఛనంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర పోటీలు



రొళ్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పోటీలను మంగళవారం మండల కేంద్రంలో రొళ్లలో స్థానిక జడ్పీటీసీ అనంతరాజు, ఎంపీపీ కవిత బ్యాటింగ్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ పోటీలు మండల వ్యాప్తంగా సచివాలయల పరిధిలో పాఠశాలల క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ పోటిల్లో ఎంపికైన వారిని మండల స్థాయి, నియోజకవర్గం స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ పోటిల్లో క్రికెట్, ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ, బ్యాట్ మిటన్ ఆటలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ శ్రీధర్, కన్వీనర్ నరసింహ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, వైస్ ఎంపీపీ లు, సర్పంచులు, ఎంపీటీసీ లు కో ఆప్షన్ సభ్యులు,పీ ఈ టీ మోహన్, పంచాయతీ కార్యదర్శులు రచన, అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లిరెడ్డిపల్లి లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



తనకల్లు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఇం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మల్లీ రెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ శైలజ, ఎంపీటీసీ శ్రీనివాసులు క్రికెట్ ఆటను ప్రారం భించారు. క్రికెట్ ఫైన ల్లో బాబేనాయక్ తాం డ జట్టుపై యర్రగుం టపల్లి జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన జట్టుకు 5116 రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచా యతీ సెక్రటరీ చంద్ర మోహన్ నాయక్, సిబ్బంది, పాల్గొన్నారు.టి.సదుంలో ఆడుదాం ఆంధ్ర ప్రారంభం.సర్పంచ్ సుజాత చిన్న పరెడ్డి, ఎంపీటీసీ హిమ దర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్య క్రమం ప్రారంభించారు. రాసేసి క్రికెట్ ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచి వాలయ సిబ్బంది ఆంజనేయులు, రాజశేఖర, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యాలను ప్రోత్సహించడానికే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు



**అగళి మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతంలో మట్టిలో మాణిక్యాలను, క్రీడాకారులను ప్రోత్సహించడానికే ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఎంపీపీ రేణుక కామరాజు, ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల అధ్యక్షులు రేణుక కామరాజ్ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేణుక కామరాజు కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు కార్యక్రమాన్ని చేపట్టిందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో వాలీబాల్ బ్యాడ్మింటన్ కబడ్డీ కోకో క్రికెట్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు పి ఈ టి నారాయణస్వామి తెలిపారు. అగళి సచివాలయం పరిధిలో క్రికెట్ టీం లో పురుషులు 11 టీములు గాను మహిళలు ఒక టీముతో, వాలీబాల్ లో పురుషులు 4 టీములుగాను మహిళలు 2 టీములు గాను కోకో పోటీలో పురుషులు 3 టీములుగాను, మహిళలు 5 టీములో గాను, కబడ్డీ పోటీలో పురుషులు 5 టీములు గాను మహిళలు 2టీములుగాను బ్యాడ్మింటన్ పోటీలో పురుషులు 7 టీములుగాను మహిళలు 7టీములుగాను జట్లు పాల్గొన నున్నట్లు పీఈటి నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ ఎంపీపీ రేణుక కామ రాజు మండల జెసిఎస్ కన్వీనర్ శివన్న, ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం : తహశీల్దార్



నల్లమాడ, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా మంగళవారం మండల అధికారులు ప్రారంభించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో తహశీల్దార్ దేవేంద్రనాయక్, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో క్రీడాకారులతో పరిచయం చేసుకొని క్రీడా పోటీలు ప్రారంభించారు. తొలుత తహశీల్దార్ బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభోత్సవం గావించారు. క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వో వాసుదేవరెడ్డి, వీఆర్‌ఏ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక వికాసం : ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శారీరక మానసిక వికాసానికి. యువ తలో నాయకత్వ లక్షణాలు పెంపొం దించడానికి క్రీడలు దోహద పడతాయని గ్రామీణ ప్రాంతాలలోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను ప్రోత్స హించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆడు దాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని సంకేపల్లి సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఆదరణ యాదవ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26 నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు సుమారు 47 రోజులపాటు రోజుకో సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా వేడుకలలో క్రికెట్, వాలీబాల్, కబాడీ, కోకో, బ్యాడ్మింటన్ తదితర క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో ప్రతిభ చూపి న క్రీడాకారులకు నియోజకవర్గ, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి విభాగాలలో ఆడిం చడం జరుగుతుం దన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను జాతీయ అంతర్జా తీయ వేదికలపై పోటీపడేలా తీర్చి దిద్దడం జరుగుతుంద న్నారు. వివిధ క్రీడలలో ఆసక్తి కలిగిన వారిని గుర్తించి వారి పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సివి నారా యణరెడ్డి, సర్పంచ్ ప్రసన్న లక్ష్మీ వేణు గోపాల్, వైకాపా నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా గ్రామానికి సిమెంట్ రోడ్డు వేయండి..

### – దూదర గుట్టపల్లి గ్రామస్తులు ధర్నా

అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దూదరగుట్లపల్లి గ్రామస్తులు మంగళ వారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మా గ్రామానికి గత గత 20 సంవత్సరాలు క్రితం నుంచి గ్రామంలో రహ దారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామన్నారు. ఈ విషయంపై పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి మా గ్రామానికి గడపగడప కార్యక్రమంలో పర్యటించినప్పుడు మా గ్రామా నికి సిమెంట్ రోడ్లులు మంజూరు చేయాలని విన్నవించుకోగా ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మా గ్రామా నికి దాదాపు 20లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేశారన్నారు. అయితే గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఒకరిపై ఒకరు నెపం వేసుకుని మా గ్రామానికి మంజూ రైన సిమెంట్ రోడ్లు వేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరి స్తున్నారని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామానికి సిమెంట్ రోడ్లు వేసేం తవరకు ఆందోళన కార్య క్రమాలు చేపడ తామని గ్రామస్తులు ధర్నా కార్యక్రమంలో హెచ్చరించారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో మునె ప్ప లు జనవరి మొద టి వారంలో దూదర గుట్లపల్లి గ్రామానికి సిసి రోడ్లు పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామ స్తులు ఆందోళన విరమించారు. ఈ కార్య క్రమంలో గ్రామ వార్డు మెంబర్ ఎనుముల సరస్వతి, నాయకులు ఎనుముల గంగు లప్ప, గ్రామస్తులు వెంకటరమణ, గంగాద్రి, ఉత్తన్న, ఆదిలక్ష్మిమ్మ, కృష్ణమ్మ, నర్సింలు, దొడ్డప్ప తదితరులు పాల్గొ న్నారు.



# నేత్రానంద పర్వంగా జిల్లేడుగుంట ఆంజనేయ స్వామి రథోత్సవం



**మడకశిర మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక , పర్యాటక కేంద్రంగా పరిడవిల్లుతూ వస్తున్న భక్తరహళ్లి శ్రీ లక్ష్మీనర సింహస్వామి, జిల్లాడుగుంట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం బ్రహ్మ రథోత్సవం నేత్రానంద పర్వంగా అశేష భక్త జనసందోహ నడుమ అంత్యంత వైభవంగా జరిగింది. వేకువజాము నే ఆంజనేయ స్వామి , లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళకర వాయిద్యాల నడుమ పండితుల వేధ మంత్రోచ్చారణలు ఉచ్చరిస్తుండగా ఆలయం ఆవరణంలో ప్రదక్షిణలు అనంతరం రథోత్సవంలో అధిష్టించారు . తొలుత స్వామి విగ్రహాలను ప్రత్యేకంగా రంగురంగుల పుష్పాలతో అలంకరించి బ్రహ్మరథంలో కొలువు తీర్చారు. ఈ సందర్భంగా రథం ఎదుట హెూమం నిర్వహించారు. అనంతరం పురోహితులు స్వామివార్లకు సోపానం చేస్తుండగా భక్తులు గోవింద నామస్మరణలతో ర థాన్ని లాగారు. రథం ముందు కదులుతుండగా భక్తులు రథం పైకి అరటి పళ్ళు పూలు వేస్తూ మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ రమణీయ దృశ్యాన్ని వీక్షించటానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో కిటకిటలాడింది. ఉత్సవం సందర్భంగా భక్తులకు పలువురు దాతలు అన్నదానం నిర్వహించారు. రథోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్పర్సన్ డాక్టర్ నల్లిని రంగే గౌడ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,మాజీ ఎమ్మెల్యే ఈరన్న ,డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తదితరులకు అర్చకులు ఆలయం లోకి పూర్ణ కుంబ స్వాగతంతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఉత్సవం కార్యక్రమంలో హరే సముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ కర్రి యన్న, వైబి హల్లి సర్పంచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ కమిటీ వారు అతిధులకు ఘనంగా స్వాగతించి సత్కరించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సురేష్ బాబు, ఎస్ఐ లోకేష్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

లినేడు భూతప్పల ఉత్సవంలి: భక్తరహళ్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంగణం సమీపంలో భూతప్పల ఉత్సవం మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. భూతప్పల ఉత్సవం, జ్యోతుల ఉత్సవం సందర్భంగా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ సురేష్ బాబు తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఆర్టీసీ వారు ప్రత్యేకంగా 20 బస్సులు ఏర్పాటు చేశారు.



# భావి తరాలకు ఆదర్శం ఆడుదాం ఆంధ్ర

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వ హిస్తున్న ఆడుదాం ఆంధ్ర బావితారులకు ఆదర్శంగా నిలుస్తుం దని మండల సర్పం చుల సంఘం అధ్యక్షు డు దాసరి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని అల్లు గుండు సచివాయం పరిధిలో ఆడుదాం ఆంధ్ర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్



మోహన్ రెడ్డి గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యంను వెలికి తీసి, సమా జానికి తెలిసేలా చేయడమే ముఖ్య ఉద్దేశమ న్నారు. అనంతరం అల్లు గుండు, బొమ్మిరెడ్డిపల్లి జట్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో బొమ్మి రెడ్డిపల్లి జట్టు విజయం సాధించింది. క్రీడా కారులను దాసరి శ్రీనాథ్ రెడ్డి అబినం దిచారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు


# అధిష్టానం చూపు... మైనార్టీల వైపు.!

- మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆశీస్సులు ఆ నాయకుడికే
- మైనార్టీలకు అవకాశం కల్పిస్తే ముందు వరుసలో సాదత్ అలీఖాన్
- వ్యాపార్త వేత్త, ఆర్థికంగా బలంగా ఉన్న సాదత్ అలీఖాన్..
- అందరిని కలుపుకొనే తత్వం.. కదిరి ప్రజలకు సుపరితుడు..



**సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీలలో వేడి వాతావరణం రాజుకొంది. ఇప్పటికే రాష్ట్రంలో వైకాపా అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానంలో సమన్వయకర్తలను నియమించడం జరుగుతోంది. వచ్చే ఎన్నికలలో అధికార పార్టీ కదిరి టికెట్ మైనార్టీలకు అధిష్టానం కేటాయిస్తే పార్టీలో సుదీర్ఘ కాలం సేవలు అందించిన మైనార్టీ నాయకులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ జకియాఖానం అల్లుడు సాదత్‌అలీఖాన్ వైపే అధిష్టానం చూస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే అధికార పార్టీలోని ముఖ్య మైన మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్ కలవడం సైతంజరిగింది. మైనార్టీ మహిళలకు టికెట్ గత ఎన్నికలలో కేటాయించలేదు. ఒక వేళ వచ్చే ఎన్నికలలో ఆ దిశగా పరిశీలిస్తే సాదత్ అలీఖాన్ సతీమణికి టికెట్ వచ్చే అవకాశం ఉందన్న చర్చ కూడా నడుస్తోంది. పార్టీ మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ కేటాయిస్తే ఆయన గెలుపుకోసం వెంబడుండి కష్టపడి పనిచేస్తామని సాదత్‌అలీఖాన్ ఆ పార్టీ దిగువ శ్రేణి నాయకులతో తెలిపినట్లు సమాచారం. ఇన్‌చార్జ్ మంత్రి, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆశీస్సులతో తాను బరిలో ఉంటామని, వారి అండదండలతో మరోసారి వైకాపా జెండాను నియోజకవర్గంలో రెపరెపలాడిస్తామని అనుచరులతో పేర్కొన్నట్లు సమాచారం. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేపడుతూ వర్గ బేధాలు లేకుండా స్థానిక ఎమ్మెల్యేను నొప్పించకుండా అందరిని కలుపుకొంటూ ముందుకు సాదత్ ముందుకు వెళ్తున్నారు. వ్యాపారవేత్తగా రాణిస్తూ సంపాదించిన దానిలో పది మందికి సాయ పడాలన్న సంకల్పంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ..భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. ఆర్థికంగా బలంగా ఉండడంతో పాటు శాసన మండలి డిప్యూటి చైర్మన్ స్వయాన అల్లుడు కావడంతో రాష్ట్ర నాయకులతో ఆయనకు పరిచయాలు, గుర్తింపు ఉండడంతో సాదత్‌అలీఖాన్‌కే టికెట్ కేటాయించే అవకాశం ఉన్నట్లు విన్పిస్తోంది. ముఖ్యంగా హిందూపురం పార్లమెంట్ పరిధిలో గత ఎన్నికలలో హిందూపురం మైనార్టీ నాయకులు, రిటైర్డ్ ఐజీ ఇక్బాల్‌కు వైకాపా అధిష్టానం కేటాయించింది.



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు సాదత్‌అలీఖాన్ దంపతులు

మారిన పరిస్థితుల కారణంగా ఎన్నికలకు ఆరునెలల ముందే కరుబ దీపికను హిందూపురం నియోజకవర్గానికి సమన్వయకర్తగా నియమించింది. దాదాపు ఆమెకే హిందూపురం టికెట్ కేటాయించినట్లు సంకేతాలు వచ్చాయి. తప్పనిసరి పరిస్థితులలో పార్లమెంట్ పరిధిలో కదిరి నియోజకవర్గంలో మైనార్టీలకు కేటాయించక తప్పదన్న వాదనగా కూడా విన్పిస్తోంది. అయితే పార్ట్ టైం రాజకీయాలు చేసే నాయకలను నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఇటీవల కాలంలో కదిరిలో అధికార పార్టీ నాయకులను, ముఖ్యంగా ప్రజా ప్రతినిధిని కాదనుకొని తనకే టికెట్ వస్తుందన్న భ్రమలో భుజాలు తడుముకొంటూ వర్గపోరుకు ఆజం పోస్తున్న నాయకుడిని అధిష్టానం నమ్మే పరిస్థితి లేదన్న వాదన కొనసాగుతోంది. ఒక వేళ టికెట్ మైనార్టీ అభ్యర్థికే కేటాయించే పరిస్థితులు వస్తే అధికార పార్టీ నాయకులలో ఎక్కువ శాతం సాదత్‌ఖాన్‌కే కేటాయించాలన్న ప్రతిపాదన కూడా పార్టీ శ్రేణులు చేసినట్లు సమాచారం. విద్యాభ్యాస్యం మొదలుకొని నేటి వరకు స్థానికంగా ఉంటున్న సాదత్ అలీఖాన్‌కు పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృమైన పరిచయాలు ఉండడంతో ఆయనకు కలిసివచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. పార్టీ అధిష్టానం టికెట్ కేటాయిస్తే అందరి ఆశీస్సులతో గెలుపొంది నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా చొరవ తీసుకొంటూ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా... మరోవైపు తనవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను గెలుపొందుతానని తెలిపినట్లు ఆ పార్టీ నాయకులకు చెబుతున్నారు. అధిష్టానం స్పష్టమైన సాంకేతాల కోసం ఆ పార్టీ నాయకులు వేచి చూడాల్సిందే.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

**-ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి, నియోజకవర్గ కార్యదర్శి మధు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వద్ద 99 వ సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వద్ద ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి, నియోజకవర్గ కార్యదర్శి మధు, పట్టణ కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు పార్టీ జెండాను ఆవిష్కరించి, శుభాకాంక్షలును తెలియజేశారు. అనంతరం ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జింకా చలపతి, నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కమ్యూనిస్టు పార్టీ పితామహులు ఎం. ఎన్. రాయ్ 1925 డిసెంబర్ 26వ తేదీన సిపిఐ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పార్టీ ప్రారంభం నుంచి దేశవ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం, నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తూ, ముందుకు సాగు తోందని తెలిపారు. ఇప్పటికైనా పెట్టుబడి దారి పార్టీలను పక్కనపెట్టి, వామపక్ష పార్టీలకు మద్దతు పలికి దేశ అభివృద్ధికి పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలను కూలదోసి, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే కమ్యూనిస్ట్ పార్టీలకు పట్టం కట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి రమణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జేవి. రమణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు వెంకటస్వామి, వెంకటనారాయణ, పోలా లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సకల రాజా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శివ, సిపిఐ నాయకులు శ్రీధర్, సీన, సురేష్, రంగయ్య, ఆది, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించడమే మా ధ్యేయము అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో "సేవ్ ధర్మవరం" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వారు ప్రారంభించారు. వార్డు ప్రజలు నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాడు ప్రజలు తమ బాధను తెలుపుతూ ఇక్కడ రోడ్లు చాలా బాగాలేదని, అర్హత గల వారికి పెన్షన్ కూడా రావటం లేదని వాపోయారు. స్పందించిన తిలకం మధుసూదన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వెనువెంటనే సమస్యలన్నీ పరిష్క ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుగుణమ్మ, మహేష్, కుళాయప్ప, జనసేన పార్టీ నాయకులు మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు రాజు, ప్రకాష్, చిలకల సుధాకర్, జివి, కోటికి రామాంజి, గంగాధర్, చిలకం సుధాకర్ రెడ్డి, సాకే నరసింహులు, శ్రీరామ్ రెడ్డి, బిల్లే నందా తదితరులు పాల్గొన్నారు.

# 15వ రోజు కొనసాగిన అంగన్వాడి వర్కర్ల నిరసన



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** 15రోజు సమ్మెలో భాగంగా పెనుకొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో అంగన్వాడి వర్కర్స్ చేతుల్లో తట్టెలు మోగిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం చర్చలు పేరుతో అవమానపరచడం సిగ్గుచేటు అని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు బావమ్మ, జయమ్మ, సెక్టార్ లీడర్లు వరలక్ష్మి, శాను, అనిత, లక్ష్మీదేవి, అనూష, శ్యామల గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వానికి నాయిబ్రాహ్మణుల సత్తా చూపిస్తాం

**-సమావేశంలో నాయి బ్రాహ్మణ సాధికార రాష్ట్ర కన్వీనర్**



**ధర్మవరం మేజర్ న్యూస్** నాయి బ్రాహ్మణులను వంచించిన వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతామని నాయి బ్రాహ్మణ రాష్ట్ర సాధికార కన్వీనర్ వైద్యం శాంతారామ్ పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, నాయి బ్రాహ్మణ సాధికార రాష్ట్ర కన్వీనర్ వైద్యం శాంతారామ్, తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణకమిటీ సభ్యుడు సమన్వయకర్త గుంటుపల్లి నాగేశ్వరావు ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గం ధర్మవరం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం ఈ కార్యక్రమం టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ఆత్మకుర్ ఆనంద్ మరియు పుట్టపర్తి జిల్లా హిందూపురం పార్లమెంట్ జిల్లా సాధికార అధ్యక్షులు ఎం రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గ సాధికార సభ్యులు లక్ష్మీనారాయణ మరియు రామచంద్ర ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్ మాట్లాడుతూనాయి బ్రాహ్మణులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంది తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చినది తెలుగుదేశం పార్టీ మాత్రమే కనుక 2024లో తెలుగుదేశం పార్టీని మన నాయి బ్రాహ్మణులు సమిష్టిగా తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబునాయుడు ను ముఖ్యమంత్రిగా చేద్దాం స్థానికంగా పరిటాల శ్రీరామ్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ రామచంద్ర రాప్తాడు నుంచి రామకృష్ణ పెనుగొండ నుంచి త్యాగరాజు హిందూపురం నుంచి రమేష్ బాబు కదిరి నుంచి వేముల రామకృష్ణ అనంతపురం నుంచి సురేంద్ర ధర్మవరం చలపతి దామోదర తిరుపతయ్య నారాయణస్వామి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కందుర్పిలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 98వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం కన్నుల పండుగగా నిర్వహించారు. స్థానిక రామాలయం వద్ద ఏర్పాటు చేసిన సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎంపీపీ కామ్రేడ్ గిరిజ అరుణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి శివలింగప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు హరిదాసులు, యువ నాయకుడు రఘువీరాలు మాట్లాడుతూ అధికారం కోసం ప్రాకులాడకుండా ప్రజా సమస్యలు ఎక్కడున్నా వాటి పరిష్కారం కోసం ప్రజలపక్షాన నిలబడి పోరాటల ంచేస్తున్న కమ్యూనిస్టుపార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని ఖానాపూర్ లో పురుడుపోసుకుని స్వాతంత్ర ఉద్యమంలో ప్రత్యేక పాత్రపోషించిందని, స్వాతంత్ర అనంతరం ఎర్రజెండానీడలో అనేక మంది ప్రజలకు వేలాది ఎకరాలు భూములు పంచడంలోనూ,ఇంటి స్థలాల్లో అందించడంలోని కేంద్ర, రాష్ట్ర పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మహిళా కార్మికుల జిల్లా స్థాయి సదస్సు ఏర్పాటు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ప్రవీణ్ అధ్యక్షతన వ్యవసాయ మహిళా కార్మికులతో జిల్లా సదస్సు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ మహిళా కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నాగరాణి హాజరయ్యారు. అనంతరం నాగరాణి మాట్లాడుతూ వ్యవసాయ జీవన విధానాలు చాలా దుర్భరంగా ఉన్నాయని గ్రామీణ ప్రాంతాల్లో చేయడానికి పనులు లేక వలసలు వెళ్లి అనే అవమానాలు ప్రమాదాలకు గురై చనిపోవడం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలలో ఎదురవుతున్న ఇబ్బందులను తట్టుకునే నిలబడుతున్నది మహిళలని గుర్తు చేశారు. ఉపాధి హామీ పని ద్వారా కొద్దిపాటి పనులు కల్పించిన చేసిన పనులకు బిల్లుల చెల్లించక ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని విమర్శించారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాలు విస్తరించే ఉండడానికి సొంత ఇల్లు లేక బాడుగ ఇళ్లలో ఉంటూ పాచి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం తప్ప పనికి తగ్గ వేతనాలు ప్రభుత్వాలు చెల్లించడం లేదని బాధపడ్డారు. మహిళా కార్మికులు సంఘటితమై ఉపాధి రక్షణ కూలీల పెంపు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ వేతనాల పొందడంలో వ్యత్యాసాలు ఉన్నాయని పని ప్రదేశాల్లో ఇప్పటికీ వివక్షకు గురవుతున్నారని తెలిపారు. రాబోవు జనవరి నెలలో ఇళ్ల స్థలాలు, భూముల సాధన కోసం పుట్టపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగబోయే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం భూ పోరాట కేంద్రాల నుంచి చురుకైన కార్యకర్తలను గుర్తించి వ్యవసాయ మహిళా కార్మిక సంఘం జిల్లా కమిటీని 24మందితో జిల్లా కన్వీనర్ గా వర్షిని జిల్లా కోకన్వీనర్ గా అనిత అశ్విని మరియు మిగిలిన వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకొని సాగుభూమిలో ఇండ్ల స్థలాలు తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ చేసి డిమాండ్లతో కూడిన వెళితే పత్రాన్ని సబ్ కలెక్టర్ వారికి ఇవ్వడం జరిగింది. స్పందించిన సబ్ కలెక్టర్ వారు 15 రోజు లోపుల సంబంధించిన తహశీల్దార్లతో మాట్లాడి అవసరమైతే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హనుమయ్య, రమణ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశులు, సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేశులు, స్థానిక సిపిఎం పార్టీ నాయకులు తిప్పన్న, మరియు భూ పోరాట కేంద్రాల నుండి దివ్యభారతి, మనీ వెంకట్ లక్ష్మమ్మ, అలివేలమ్మ, రామాంజనమ్మలతో పాటు 300మంది మహిళలు పాల్గొనడం జరిగింది.

# ఎవరికి వారే యమునా తీరే!!



ఎదురు గ్రామంలో పర్యటిస్తున్న హిమబిందు



: ఎద్దులపల్లి గ్రామంలో పర్యటిస్తున్న జితేంద్రగౌడ్

**-చంద్రబాబు మాటలను పట్టించుకోని టిడిపి శ్రేణులు**
**-గుంతకల్లు నియోజకవర్గంలో విచిత్ర ధోరణి**
**-టిడిపి నాయకుల గ్రూపు తగాదాలతో సతమతమవుతున్న కార్యకర్తలు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక లాంటి వారు కానీ నాయకుల గ్రూపు తగాదాలతో కార్యకర్తలు తీవ్ర అసహనంతో ముందుకు వెళ్లలేని దుర్భర పరిస్థితిలో ఉన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి ప్రజల ముందు తమ పార్టీ చేసే కార్యక్రమాలను వివరించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించి అన్ని గ్రామాల ప్రజలకు తమ ప్రభుత్వం వస్తే ఏమి చేస్తాము తెలియజేయాలని సూచనలు చేశారు. కానీ గుంతకల్లు నియోజకవర్గ పరిధిలో నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో ఈ కార్యక్రమం కాస్త మూడు ముక్కలాటగా కొనసాగుతోంది. ఎవరికి వారు యమునా తీరుగా కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో ఎవరికి వారు యమునా తీరుగా వ్యవహారం కొనసాగుతోంది. కార్యకర్తలు కూడా విభజించు పాలించు మాదిరిగా ఎవరి వద్దకు వెళ్లాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. నాయకులు ఎవరికి వారు కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఇష్టం వచ్చిన విధంగా చేస్తున్నారు. దీంతో కార్యకర్తలు ఎటువైపుకు వెళ్లాలో అర్థం కాని పరిస్థితి వారిలో నెలకొంది. వారి వ్యవహారంతో రానున్న ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ పరాజయం తప్పదని కార్యకర్తలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఆర్ జితేంద్ర గౌడ్ పార్టీలో కొంతమందికి మాత్రమే గుర్తింపును అందిస్తున్నారని దీంతో సీనియర్ నాయకులు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పార్టీలో సీనియారిటీ ఉన్న ఇతర నాయకుల వద్దకు వెళ్లి ఆయన పై తన బాధను వెళ్ళగట్టుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోట గా మారిన గుంతకల్లు నియోజకవర్గం మరోసారి ఓటమి తప్పదా అనే అనుమానం టిడిపి కార్యకర్తల్లో పెద్ద ఎత్తున కొనసాగుతోంది. పార్టీ నీ ముందుండి నడిపించే సమర్థవంతమైన నాయకుడు లేకపోవడంతో ఎవరికి వారు కార్యక్రమాలను గుంపులు గుంపులుగా చేసుకుంటూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చంద్రబాబు చెప్పిన విధంగా నడుచుకోకపోతే మరోసారి టిడిపికి ఓటమి తప్పదని టిడిపి అభిమానులు అనుచరులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గుంతకల్లు నియోజకవర్గం వర్గాన్ని జిల్లాలోని అధిష్టానం సీనియర్ నాయకులు చొరవ చూపి గుంతకల్లు నియోజకవర్గాన్ని గాడిలో పెట్టాలని పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## ఆమిద్యాలలో ఉల్లాసంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసి వారిని ప్రపంచ స్థాయికి పరిచయం చేయడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో సచివాలయ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తేజనాథ్, పార్టీ యువజన నాయకులు రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా క్రికెట్, కోకో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. గ్రామంలోని ఒకటో సచివాలయం నుంచి ఒక కోకో టీం, ఒక క్రికెట్ టీం, అదేవిధంగా రెండో సచివాలయం నుంచి ఒక కోకో, ఒక క్రికెట్ టీము మండల స్థాయికి అర్హత సాధించినట్లు పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఓబయ్య, స్థానిక నాయకులు మల్లప్ప, గోపాల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరికృష్ణ, డిజిటల్ అసిస్టెంట్ నూర్ భాషా, వెల్ఫేర్ అసిస్టెంట్లు జనార్ధన్, భార్గవి, మహిళా పోలీసులు పద్మావతి, లక్ష్మి, గ్రామ వాలంటీర్లు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**-ఎంపీపీ రమణా రెడ్డి**

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** క్రీడలు తోనే మానసిక ఉల్లాసం అని ఎంపీపీ రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రము లోని ఆడు దాం ఆంధ్రా కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. టాస్ వేసి ఇరు జట్లుకు కృత్షజ్ఞ తలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా టోర్నీ చాలామంచి అవకా శం అని గ్రామీణ క్రీడా నైపుణ్యంను గుర్తించి ఉన్నత అవకాశాల కల్పనే ముఖ్య ఉద్దేశ మన్నారు. కన్వీనర్ హైదర్ వలి మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నా రన్నారు.తహశీల్దార్ రవికు మార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహి స్తున్న అద్భుతమైన అవకాశం ను సద్వి నియోగం చేసుకుని మండలానికి మంచి పేరు తేసుకు రావాల న్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ స్నేహ పూరిత వాతావ రణంలో క్రీడలు జరగా లని ప్రతిజ్ఞ చేయిం చారు. సర్పంచ్ పంచ రత్నమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువకులకు మంచి అవకాశం కల్పించిం దన్నారు. కార్యక్ర మంలో ఎంఈవో తిరుపాల్ నాయక్, వైస్ఎంపీపీ నారా యణ స్వామి, జేసీయస్ కన్వీనర్ రాజశేకర్, ఎంపీటీసీ లక్ష్మి, సర్పంచ్ యూసుఫ్, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ అదిమూర్తి, మైనారిటీ నాయకులు రఫీ, కార్య దర్శులు వసుంధర, రమనప్ప నాయు డు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ స్తులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి అంగన్వాడీలపట్ల మొండి వైఖరి వీడాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు, ఆయాలు రెండు వారాలుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో ఇలాంటి చలనం లేదని, తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా ముఖ్యమంత్రి జగన్ తమ పట్ల మొండి వైఖరి ప్రదర్శించడం దుర్మార్గపు చర్యగా సిఐటియు ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె. ధనలక్ష్మి, సిపిఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి విమర్శించారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ అంగన్వాడీల చేస్తున్న సమ్మె మంగళవారం 15వ రోజూ కొనసాగింది. సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడంతో సమ్మె కొనసాగింపుగా ప్రత్యేక నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అంగన్వాడీలు శిబిరంలో కంచాలను గరిటలతో మోగించి తమ ఆవేదన వ్యక్తం చేశారు. నేడు అధికార పార్టీ ప్రజాప్రతినిధుల ఇళ్లకు, కార్యాలయాలకు వెళ్లి సామూహిక వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 28న ముఖ్యమంత్రి పోస్టు కార్డులు పంపి నిరసన వ్యక్తం చేస్తామని చెప్పారు. 29న రిలే దీక్షలు, 30న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయాల ముందు ధర్నాలు, 32 న హెూటల్ పాటలతో నిరసన కొనసాగిస్తామని వెల్లడించారు. జనవరి ఒకటవ తేదీ నుంచి తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు శ్వేత నాగు, జ్యోతి, నాగమణి, వరలక్ష్మి, ఝాన్సీ, లక్ష్మీబాయి, రంగమ్మ, చాముండేశ్వరి, సరస్వతి పాల్గొన్నారు.

## చిన్నారికి రక్తం అందించిన దాత మురళీకృష్ణ

**-ఆపద్బాంధవ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రక్తహీనతతో బాధపడుతున్న ఏడాది చిన్నారి జ్యాస్మవి కి మంగళవారం అవసరమైన రక్తం అందించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు గుంతకల్లు కు చెందిన మురళీకృష్ణ. ఉరవకొండ మండలం నింబగల్ గ్రామానికి చెందిన అనారోగ్యంతో ఉన్న చిన్నారి జాస్మవి నీ కుటుంబ సభ్యులు గుంతకల్లు లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చిన్నారికి రక్తం ఎక్కించాలని వైద్యులు తెలుపుగా బాధితులు ఉరవకొండ ఆపద్బాంధవ ట్రస్ట్ కు సమాచారం అందించారు. స్పందించిన ఆపద్బాంధవ ట్రస్ట్ గుంతకల్లు పట్టణానికి చెందిన మురళీకృష్ణ కు విషయాన్ని చేరవేశారు. దాత మురళీకృష్ణ గుంతకల్ రక్త నిధి కేంద్రానికి చేరుకుని తన రక్తాన్ని దానం చేశారు. చిన్నారి కుటుంబ సభ్యులు రక్తదాత మురళీకృష్ణ, ఆపద్బాంధవ ట్రస్ట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రామ్‌నగర్‌లో బోర్వెల్ సిస్టమ్‌కు భూమి పూజ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రాంనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బోర్వె ల్ సిస్టం పనులకు మంగళ వారం ఉరవకొండ సర్పం చ్ మీనుగలలిత, ఎంపీపీ వెలిగొండ నరసింహులు, పార్టీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు బసవరాజ్ స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ ఎఫ్ ఎఫ్ సి నిధులతో బోర్వెల్ సిస్టం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో కాలనీవాసుల నీటి కష్టాలు తొలగిపోతాయని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ లు కౌడిక గోవిందు, జోగి వెంకటేశులు, పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, అంగదాల అంజి, జోగి బీమా, ఉల్లిగప్ప, చిన్న బీమా, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసం అలు పెరుగని పోరాటం భారత్ కమ్యూనిస్టు పార్టీది



నల్లమాడ, మేజర్ న్యూస్ : పేద ప్రజల కోసం అలుపెరగని పోరాటం నిర్వహిం చేది భారత్ కమ్యూనిస్టు పార్టీ ఒకటేనని ఆ పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు పేర్కొ న్నారు. నల్లమాడలో సిపిఐ 99వ బావ ఆవి ర్భావ దినోత్సవం కార్యక్రమం పార్టీ నాయ కులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండ ల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటరమణ ఆధ్వ ర్యంలో సిపిఐ జెండా ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనే యులు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ భారత క మినిస్ట్ పార్టీ ఏర్ప డిందని దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ పాలకులతో విరోచి తంగా పోరాడి అనేకమంది సిపిఐ నాయకులు, కార్యక ర్తలు దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని మరణించడం జరిగిందన్నారు. దేశ స్వతంత్ర అనంతరం పేద ప్రజల కుస్వేచ్ఛ సమానత్వం కోసం హక్కుల కోసం నిరం తరం పోరాటం చేస్తూ దున్నేవానికి భూమి అని గ్రామీణ శ్రమ జీవులను కలిపి లక్షలాది ఎకరాలు భూములు పంచిన చరిత్ర సిపిఐ దక్కిం దని పేర్కొన్నారు. ఇప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అలం బిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తున్న పార్టీని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహి స్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర, మండల సహాయ కార్య దర్శి రమణ, సిపిఐ నాయకులు సూరి,గంగాద్రి,ఆది,లక్ష్మివెంకటయ్య పాల్గొన్నారు.

## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో వృద్ధు లకు మంగళవారం ఓడి చెరువు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు సుకుర్ ఖాన్ కుమార్తె ఆమడ గూరు మండలం నిలువురాతుపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమ్మే హాని వృద్ధు లకు అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ఉమ్మేహాని కుటుంబ సభ్యులు మాట్లా డుతూ మారుమూల ప్రాంతమైన ఆమ దగూరు మండలంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. వృద్ధా శ్రమ అధ్యక్షురాలు అరుణ్ జ్యోతి వృద్ధులకు సేవ చేస్తున్న తీరు చూస్తే ఎంతో గర్వకారణంగా ఉందని వారు తెలిపారు. భవిష్య త్తులో వృద్ధాశ్రమానికి మా వంతు సహాయ సహకారాలు, ఎల్లప్పు డూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వహకురాలు అరుణ్ జ్యోతి మాట్లా డుతూ వృద్ధాశ్రమానికి సహాయ సహకారాలు అందించిన ఉమ్మే హాని కుటుంబ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యూహం సినిమాను రద్దు చేయాలి

### - తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి



శింగనమల మేజర్ న్యూస్ : ప్రతిపక్షాలు పార్టీ నాయకులను కించపరిచే విధంగా తీసిన సినిమా వ్యూహంను రద్దు చేయాలని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులను కించపరిచే విధంగా ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని విమర్శిస్తూ కించపరిచే విధంగా సినీ నిర్మాత రామ్ గోపాల్ వర్మ సినిమా తీస్తున్నాడని వీటిని రద్దు చేయాలని ఒకరి మనోభావాలను కించపరిచే విధంగా చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సినీ నిర్మాత రామ్ గోపాల్ వర్మపై ధ్వజమెత్తాడు.

## చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలి

### - క్రీడలంటే తనకెంతో ఇష్టం - రియాల్టర్ పాళ్యం సుధాకర్

నల్లచెరువు, మేజర్‌న్యూస్ : తనకు చిన్నతనం నుండే క్రీడలంటే బాగా ఇష్టామని, తాను కూడా క్రీడలను బాగా ఆడినట్లు నల్లచెరువుకు చెందిన రియాల్టర్ పాళ్యం సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గీతా మందిరం క్రీడా మైదానంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారులనుద్దేశించి పాళ్యం సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో విద్యార్థులకుక్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని, ముఖ్యమంత్రి ఉన్నత ఆశయంతో ప్రారంభించిన ఈ క్రీడా పోటీలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా బాగా రాణించాలని తెలియజేశారు. ఉన్నత ఉద్యోగాలను సైతం స్పోర్ట్ కోటా కింద కూడా పొందే అవకాశం ఉందని తెలిపారు. తమ స్నేహితుడైన పీఈటీ వాదులపల్లి షఫి క్రీడలను బాగానిర్వహిస్తున్న ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# త్యాగానికి పుట్టినిల్లు భారత కమ్యూనిస్టు పార్టీ



శింగనమల మేజర్ న్యూస్ : సిపిఐ 99 వార్షికోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం దగ్గర సీపీఐ సీనియర్ నాయకులు వెంకట రెడ్డి సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅథితులుగాపాల్గొని సీపీఐ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99 సంవత్సరంలోకి అడిగిడుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు సిపీఐఎర్రజెండాని ఆవిష్కరించడం జరుగుతున్నది ఎర్రజెండా పేదల పక్షపాతి నిత్యం పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడుతూ ప్రజా పోరాటాలు కొనసాగించడం జరుగుతున్నది దేశంలో ఉపాదీహమీ జాతీయ గ్రామీణ చట్టం, సమాచార హక్కు చట్టం అటవీ హక్కుల చట్టం, అనేక చట్టాలను సాదించడము జరిగింది. దున్నేవానిదే భూమి నినాదం, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుట్టినప్పటినుంచి భూస్వామ్య దోపిడీ వ్యతిరేకంగా కార్పొరేట్ రంగానికి వ్యతిరేకంగా తన వాణీని వినిపిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం కోసం అవిశ్రాంతంగా పోరాటాలు కొనసాగిస్తూనే ఉందన్నారు. వ్యవసాయాలకు వ్యతిరేకంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాటాల పంథా కొనసాగిస్తూనే ఉందని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం పనిచేయాలన్నారు. లేకుంటే పేదల సుడిగుండంలోనే కొట్టుకొని పోతారన ప్రభుత్వాలకి హెచ్చరించారు. పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నీయోజకవర్గఅద్యక్షులు మధు యాదవ్, నారప్ప చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ ,బయన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మునిస్వామి, తరిమెల సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి భాషా సిపిఐ నాయకులు రామ సుబ్బారెడ్డి, కుళ్లాయప్ప, నాగ బయన్న ,ఆది నారాయణకుళ్ళాయిస్వామి, నాగరాజు, రుప్లా నాయక్, జయరాం నాయక్,విజయ్, నరసింహారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, దుబ్బన్న, దైవయత్నము పుల్లయ్య , సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం



తనకల్లు, మేజర్ న్యూస్ :
మండల పరిధిలోని మండ్లిపల్లిలో నూతనంగా నిర్మించు చున్న సీతారా మాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని రియ ల్టర్ పాల్యం సుధాకర్ పేర్కొన్నారు. గ్రామ స్తులు విన్నపం మేరకు మంగళవారం విచ్చే సిన పాలెం సుధాకర్ కు గ్రామస్తులు దుశ్శా లవ, మాలలతో సత్కరించారు. అనంతరం పాల్యం సుధాకర్ ఆలయ నిర్మాణము కొరకు 25వేల రూపా యల అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్య త్తులో ఆలయ అభివృ ద్ధి కొరకు తన వంతు సహకారము ఎల్లప్పు డు ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవి ధంగా సి. ఆర్. పల్లి, గ్రామానికి సంబం ధించిన దేవాలయ నిర్మాణానికి 20వేల రూపాయలు, తనకల్లు మండల కేంద్రంలో నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి పదివేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో నారా యణ, సూర్యనా రాయణ విజయ్ కుమార్, కొండయ్య, గ్రామస్తులు వెంక టరమణ, వేణు గోపాల్, లక్ష్మీనా రాయణ, చిన్న రమణ, లక్ష్మన్న, రామమోహన్ మనోహర్, రామకృష్ణ, ఉత్తన్న, ఓబులేసు, గంగులప్ప, తిరు పాలు, రవీంద్ర, చంద్రశేఖర్, కదిరప్ప, సోమశేఖర్, నాగరాజు, రామాంజులు, బావయ్య, శ్రీనివా సులు, మహిళలు తదితరులు పాల్గొ న్నారు.

## మూడు కేంద్రాలలో ఘనంగా ఆడుదాం ఆంధ్ర

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఓడిసి, కొండకమార్ల, తంగేడుకుంట మూ డు కేంద్రాలలో ఆడు దాం ఆంధ్ర కార్యక్రమం ప్రజా ప్రతినిధు లు, అధికారులు, విద్యా ర్థులు ఘనంగా ప్రారంభించారు. ఓడిసీ కేంద్రములో క్రికెట్, కొండక మార్ల కేంద్రము లో వాలీబాల్, తంగే డుకుంట కేంద్రములో కబడ్డీ ఆటలు నిర్వ హించారు. కార్య క్రమంలో ఎంపీపీ తు మ్మల పర్వీన్ భాను, జెడ్పీటీసీ దామోదర రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు, తహ సిల్దార్ రామనా థరెడ్డి, సర్పంచులు గోవింద్, అభిధా రఫీ, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివా సరెడ్డి, మండల అగ్రి అడ్వాసరీ చైర్మన్ లక్ష్మి రెడ్డి, గోవర్ధన రెడ్డి,రఫీ, భాస్కరరెడ్డి,ఎంపీటీసీ రమనప్ప, ఎంఈఓ రమణా, ఈఓఅర్డి రాజశేఖర్, ఆర్ఐ నాగేంద్ర, స్కూల్ కమిటీ చైర్మన్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభం



అమడగూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్య మంత్రి గ్రామీణ ప్రాంతా ల్లో క్రీడలను ప్రోత్సహిం చాలని ఉద్దేశంతో ఆడు దాం ఆంధ్ర క్రీడా పోటీలకు కోట్ల రూపా యల ఖర్చుపెట్టి శ్రీకా రం చుట్టారని జడ్పి టిసి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. మండ లంలో అన్ని గ్రామ పంచాయతీలలోను మంగళవారం ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించారు. ఆమ దగూరు మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రికెట్ క్రీడ పోటీలను జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, మండల స్పెష లాఫీసర్ చంద్రశేఖరెడ్డి లు పోటీలను ప్రారం భించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహిం చాలని ఉద్దేశంతో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నెలరోజులపాటు క్రీడా వారోత్సవాలు చేపట్టి నట్లు ఆయన తెలి పారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం తో పాటు, మంచి ఆరో గ్యం పొందవచ్చు అన్నారు. అనంతరం జడ్పిటిసి స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకా రులను ఉత్తేజపరి చారు. మండలంలో అన్ని గ్రామ సచివాల యంలో మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట రెడ్డి, ఎంపీడీవో మునె ప్ప, అర్ ఐ ఈశ్వ రయ్య, ప్రజాప్ర తినిధులు, అధికా రులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని వైసిపి ప్రభుత్వం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
రాష్ట్రంలోని మునిసిపల్ కార్మికులకు వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మి నరసింహులు తెలిపారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మి నరసింహులు, నగర అధ్యక్షుడు పూల బాషా,ప్రధాన కార్యదర్శి సాయికుమార్ ,పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో మునిసిపల్ కార్మికులకు ఇచ్చిన మాట నిలుపుకోలేక పోయారన్నారు. పాదయాత్రలో ఆనాడు ఉద్యోగ, కార్మికులకు అనేక హామీలను ఇచ్చారన్నారు. కార్మికులను పర్మినెంట్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా తెలిపి నేడు మాట తప్పి కార్మికుల పొట్టకొట్టడం జరుగుతోందని అన్నారు. సంక్షేమ పథకాలు అందకుండా ఉద్యోగులుగా చిత్రించి రేషన్ కార్డులు, అమ్మఒడి, తదితర వన్నియు దూరం చేస్తున్నారన్నారు. నాలుగున్న సంవత్సరాలు గడిచినా మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చూపలేకపోయారన్నారు. మునిసిపల్ కార్మికులకు టిఎన్టియుసి అండగా భరోసాగా నిలుస్తుందని తెలిపారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం..



రాయదుర్గం టౌన్ న్యూస్ : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, నాగార్జున ఆధ్వర్యంలో పట్టణంలోని మొలకలూరు రోడ్డు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం 99 వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి నేటి వరకు అలుపెరగని పోరాటాలు చేస్తూ నిత్యం బడుగు బలహీనవర్గల వారికి అండ గా ఉంటుందని తెలిపారు. నిత్యం కార్మికులకోసం కర్షకుల కోసం. రైతుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం పోరాటాలు చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కార్యకర్తలు నాయకులు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సీపీఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్ ,సీపీఐ నీయోజకవర్గ సహాయక కార్యదర్శి గురుస్వామి ,మండల కార్యదర్శి దుర్గన్న , సీపీఐ నాయకులు రైతుసంగం అధ్యక్షులు నాగరాజు ,నర్సింహులు, మహిళా సమైక్య నాయకురాలు పార్వతి, ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి అంజి , ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్, నాయకులు యోగేంద్ర దినకర్ రాజు వంశీ రమేష్ దేవ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయం ముందు విద్యా సమగ్ర అభియాన్ ఉద్యోగుల నిరసన

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సమగ్ర విద్య అభియాన్ ఉద్యోగులు స్థానిక శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి క్యాంపు కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. మంగళవారం వారు చేపడుతున్న ఆందోళనలో భాగంగా స్థానిక గణేష్ కూడలిలో మానవహారంగా ఏర్పడి అనంతరం ఎమ్మెల్యే కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు బైతాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసనలు తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే అయినా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తాడని ఆశతో ఇక్కడికి వచ్చామన్నారు. అయితే ఇక్కడ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని కలసి విన్నవించుకుందామని వస్తే పోలీసులు గేటు వద్దే అడ్డుకున్నారన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్నప్పటికీ తమ నిరసన పై పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ప్రజా ప్రతినిధిగా తమ సమస్యలను వింటాడని వచ్చామన్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు నిరసన ఆగదన్నారు. విధి లేని పరిస్థితులలో అక్కడి నుంచి తిరిగి ఆర్డీవో కార్యాలయం వద్దకు బయలుదేరి వెళ్లారు.



## ప్లేట్లు గ్లాసులతో అంగన్వాడీల నిరసన

**- ప్రభుత్వ తీరు దుర్మార్గంగా ఉండంటూ ఆవేదన..**

**- అంగన్వాడీల సమ్మెకు మద్దతు ఇచ్చిన ఆశ వర్కర్లు..**



రొళ్ల, మేజర్ న్యూస్ : మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ప్లేట్లను గ్లాసు లతో వాయిస్తూ అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించకుండ ప్రభుత్వం తీరు దుర్మార్గంగా ఉందాన్నారు. పిల్లలకు, బాలింతలు, గర్భివతుకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరి కాదన్నారు. సెంటర్‌లను నిర్వాహించడం తాళాలు పగలగొట్టినంత ఈజీ కాదనే విషయం ప్రభుత్వం గుర్తించాలన్నారు. సిబ్బంది డిమాండ్లు నేరవేర్చకుండానే సమస్యలు పరిస్కరించినట్లు ఈ ప్రభుత్వం ప్రచారం చేసుకోవాడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలకు పాల్పడినా తమ పోరాటం ఆగదన్నారు. ఆశ వర్కర్లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు ఆశా వర్కర్లు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీబీ జన్మదిన వేడుకల్లో వైస్సార్సీపీ నాయకులు

రొళ్ల, మేజర్ న్యూస్ : గుడిబండ మండలం వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ జి.బి.శివకుమార్ గారి జన్మదిన వేడుకల్లో గుడిబండ జడ్పీటీసీ భూతరాజు, స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్, వైస్సార్సీపీ నాయకులు ఆశావహులు హరెసముద్రం న్యాయవాది అశ్వర్థ నారాయణ, వైసీ గోవర్ధన్ రెడ్డి,ధనరాజు,కల్లుమర్రి శ్రీరాములు, హనుమంత రెడ్డి,మాజీ సర్పంచ్ ఈర లక్కప్ప, బీ ఎచ్ రాయుడు తదితరులు పాల్గొని పూలమాల పట్టు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ జీబీ ని ఉద్దేశించి ప్రసంగించారు.వీరి వెంట మాజీ సర్పంచులు చందకచర్ల వెంకటేశులు, గౌడనహల్లి శివశంకర్ బి. నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగుల బిక్షాటన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్ ఎస్ ఏ జెఏసి జిల్లా చైర్మన్ కె విజయ్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ వద్ద ఏడవ రోజు మంగళవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి సంగమేష్ సర్కిల్ వరకు తోపుడు బండ్లు, కిరాణా దుకాణలు,పెట్రోల్ బంక్,బజ్జీల బండ్ల వద్దకు వెళ్లి బిక్షాటన చేశారు. ఏడవ రోజు కూడా జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు ఎంఈఓ కార్యాలయాలు మూసివేసి సమ్మెలో పాల్గొన్నారు.ఈ సమ్మెకు యుటిఎఫ్ రాష్ట నాయకులు , కోటేశ్వరప్ప, జిలాన్, ఏపీటీఎఫ్ కొత్త సినిమాలు పూర్వపు రాష్ట్ర అధ్యక్షుడు రఘురామిరెడ్డి సిరాజుద్దీన్ ,అక్కులన్న, తిప్పేస్వామి,బీసీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ సిఐటి రాష్ట్ర నాయకులు ఓబులు తదితరులు సమ్మెకు మద్దతు తెలియచేసారు సమగ్ర శిక్ష ఉద్యోలు డేటా ఏంటి ఆపరేటర్లు ,ఎంఐ కోఆర్డినేటర్లు, మండల అకౌంటెంట్లు, సిఆర్పిలు, మెసెంజర్లు ,పార్ట్ టైం ఇన్స్పెక్టర్లు ఐ ఈ అర్ టి లు, సైట్ ఇంజనీర్లు, డి పి వో సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్య్రమములో సి అర్ పి నాయకులు శంకర్, ప్రభాకర్, రాము, సంధ్యా, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆపరేటర్లు రాజ రెడ్డి, నరసింహ మూర్తి, నవీన్, మండల్ లెవెల్ అకౌంటెంట్లు శ్రీదేవి,వినయ్, ఏ ఐ ఎస్ కోఆర్డినేటర్ లు చందన,భాస్కర్,రమేష్, మెసెంజర్ లు అరుణ, అంజెనేయులు, డిపివో సిబ్బంది మన్సూర్ మణి, సైట్ ఇంజినీర్స్, నరేంద్ర, నవీన్, పిటిఐ లు కళావతి తస్లిన్ పాల్గొన్నారు.

## హిందుస్థాన్ స్కాట్స్ సంస్థపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఎస్.రమణయ్య, ఈ.కుల్లాయస్వామి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసం చేస్తున్న హిందుస్థాన్ స్కాట్స్ సంస్థ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రమణయ్య ఈ కుళాయి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో బీటెక్ ఎంటెక్ డిగ్రీ ఎంబీఏ పూర్తి చేసిన నిరుద్యోగులను ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులను ఆసరాగా తీసుకొని హిందుస్థాన్ స్కాట్స్ అనే సంస్థకి చెందిన కృష్ణ అనే వ్యక్తి నిరుద్యోగులను ఆసరాగా తీసుకొని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒక్కో విద్యార్థి నుండి లక్ష నుంచి 3 లక్షల రూపాయల వరకు వసూలు చేస్తూ ఆ తరువాత ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి హిందుస్థాన్ స్కాట్స్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహిస్తే వెంటనే ఆ బాధ్యతలకు పిలిపిచ్చి డబ్బులు అందజేశారు. ఇప్పుడు జిల్లాలో చాలామంది బాధ్యతలు హిందుస్థాన్ స్కాట్స్ సంస్థలో ఎంప్లాయ్ అయినా కృష్ణకి డబ్బులు కట్టిన వారు వెనక్కి ఇవ్వమని అడుగుతా ఉంటే వారి ఫోన్లు లిఫ్ట్ చేయకుండా 15 రోజుల నుంచి హిందూస్తాన్ స్కాట్స్ కార్యాలయాన్ని మూసి వేయడం జరిగిందన్నారు. బాధితులు కృష్ణకి అడిగితే డబ్బులు పై వారికి కట్టాము వారు ఇచ్చిన వెంటనే మీకు అందజేస్తామని మాయమాటలు చెబుతూ బాధితుల ఫోన్లు ఎత్తకుండా తిరుగుతున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో స్కాట్ మాస్టర్ ఉద్యోగం ఇప్పిస్తానని నిరుద్యోగులతో డబ్బులు ఇప్పించుకొని ఆరు నెలలవుతున్న ఎటువంటి ఉద్యోగం ఇప్పి ఇవ్వకుండా మాయమాటలు చెబుతూ కాలం గడుపుతున్న హిందుస్థాన్ స్కాట్స్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో విద్యా సంస్థలలో కూడా ఒక్కొక్క విద్యార్థితో 600 రూపాయలు వసూలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందన్నారు. తక్షణమే దీనిపైన డీఈఓ విచారణ జరిపించాలన్నారు. తక్షణమే దీనిపైన జిల్లా కలెక్టర్ , అనంతపురం నగర డిఎస్పీ విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని తెలిపారు. బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ , డీఎస్పీని కలిసి బాధితులకు డిడి తీసిన చెక్కులు అన్ని ఆధారాలతో సహా వారికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు మంజు, రారాజు, పవన్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, జనవరి 6వ తేదీ నుండి జరగబోయే మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్ల కార్డులు పట్టుకొని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి,ఎఐటియుసి నగర కార్యదర్శి వికె కృష్ణుడు మాట్లాడుతు ఆనాడు ప్రతిపక్షంలో పాదయాత్ర సమయంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా అని అనేక హామీలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఎక్కడ కూడా మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పనిచేయడానికి ఎటువంటి వసతులు పరికరాలు లేకపోయినా పనులు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో, జనవరి 6 నుండి సమల్ లోకి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ వేణుగోపాల్, నాయకులు శివకృష్ణ,నాగరాజు, రామాంజనేయులు, శంకర్,గిరి, ఎర్రప్ప,సరస్వతి, సుధ మని,తిప్పమ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలి

కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, 15రోజులుగా కార్యకర్తలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. షానవాజ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్షలకు ఆయన మద్దతు పలికారు. అంగన్వాడీ కార్యకర్తలకు రూ. 26వేలు వేతనం ఇవ్వాలన్నారు. అలాగే బెనిపిట్స్‌ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాళ్లతో పాటు సీఐటీయూ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీ ఉపాధ్యక్షులు మేదర నాగభూషణం, పట్టణ అధ్యక్షుడు అష్రఫ్, కార్యదర్శి అక్రం, కదిరప్ప, మునికుమార్, పవన్‌కుమార్, ఇర్ఫాన్, నాగేంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల సిపిఐ కాలనీ లో మంగళవారం సిపిఐ భారత కమ్యూ నిస్టు పార్టీ 99 వ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వ హించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు పాల్గొని జెండా ఆవి ష్కరణ చేయడం జరిగింది. అనంతరం 99వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ 1925 డిసెం బర్ 26న సిపిఐ ఏర్ప డిందని భారత స్వతం త్రం కోసం బ్రిటిష్ పాలకులతో విరో చ్చితంగా తంగా పోరా డిన చరిత్ర సిపిఐదని పేర్కొన్నారు. ఎంతోమంది సిపిఐ నాయకులు, కార్య కర్తలు దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పిం చారని కొనియాడారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజల కోసం, కార్మికులు, రైతులు, కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వ హించిన చరిత్ర దున్నే వాడికి భూమి కావాలి అన్న నినాదంతో లక్షలాది ఎకరాలు పూ పంపిణీ చేసిన చరిత్ర సిపిఐదని వేలాది మంది పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు నివాస గృహాలు కల్పించి పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన ఎప్ప టికప్పుడు ప్రజల తరఫున పోరాడుతూ ప్రజలకు అండగా నిలబడుతున్న పార్టీని సందర్భంగా గుర్తు చేశారు పేద ప్రజల సమస్యల పైన పేదలకు గౌర ప్రదమైన జీవితం కోసం నిరంతరం శ్రమిస్తున్న పార్టీ అని స్వేచ్ఛ సమానత్వం కోసం సిపిఐ పోరాడు తుందని పేర్కొన్నారు. సిపిఐ మండల కార్య దర్శిచలపతి నాయు డు, సుధాకర్, రామ చంద్ర, గంగులప్ప, రత్న బాయ్, రమణ, రవి, రమణమ్మ తదిత రులు పాల్గొన్నారు.

# ప్రతి క్రీడాకారుడు ఉత్తమ ప్రతిభను కనబరచాలి : ఎమ్మెల్యే

**– ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**



కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్ర మంలో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ కుమార్, అంతర్జా తీయ స్థాయి హాకీ క్రీడాకారిణి రజినీ, అంతర్జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ క్రీడాకా రుడు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్ర మాన్ని ప్రారం భించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అంచెలంచలుగా నిర్వహిస్తునట్లు తెలిపారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడు దాం ఆంధ్ర కార్యక్ర మంలో పాల్గొనేందుకు ఇప్పటి వరకు రిజిస్టర్ చేసుకున్న వారిలో కనీసం 34 మంది అయిన అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని, 3400 మంది కి పైగా జాతీయస్థాయికి ఎద గాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ఇది ఒక రకమైన బేస్ లాంటి దని ఒకనాడు క్రీడాకా రుడు ఎదగాలంటే ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యేవాడిని ప్రభుత్వమే ఇప్పుడు గ్రామీణ స్థాయి నుండే ప్రతిభగల క్రీడాకారు లను ఎంపిక చేసి పై స్థాయి వరకు ప్రోత్స హించడం జరుగుతు న్నదన్నారు. ఈ అవ కాశాన్ని ప్రతి ఒక్క క్రీడాకారుడు సద్వి నియోగం చేసుకావా లన్నారు. ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి క్రికెట్ ఆడి క్రీడలను ప్రారంభించాడు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ ను ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి దృశ్యా లువలు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, కళాశాల ప్రిన్సిపాల్, అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ భర్త , వైసిపి నాయకులు పరికి సాధిక్, సచివాలయ కోఆర్డినేటర్ శివారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పార్టీలు, కుల మతాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తు న్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేనని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీలో మంగళ వారం 'గడప గడపకూ మన ప్రభు త్వం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటిదాకా ఆయా కుటుంబాలకు కల్గిన లబ్ధిని వివరంచారు. ప్రభుత్వం చేస్తున్న మేలును తెలియజేస్తూ... మరోవైపు ఇంకా ఏమైనా సమస్య లు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఎలాంటి వివక్ష లేకుండా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నార న్నారు. పార్టీలు కులాలు మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం మాదే అన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హత ఉంటే చాలు ఇంటివద్దకే పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతి మహిళను లక్షాధికా రిణి చేయాలనే లక్ష్యంగా జగనన్న అడుగులు వేస్తున్నారన్నారని ఎమ్మెల్యే తెలిపారు. అన్ని వర్గాలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని మరోమారు ఆశీర్వదిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఆర్ కాలనీ నుంచి అక్కంపల్లి వరకు సిసిరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత తగ్గకూడదని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చంద్రకుమార్, సర్పంచ్ పుష్పవతి, వైసిపి నాయకులు లింగమయ్య, వడ్డే శ్రీనివాసులు, మాధవరెడ్డి, నబి రసూల్, చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారథులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, సచివాలయ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణంను అడ్డుకున్న మున్సిపల్ కమిషనర్

మడకశిర మేజర్ న్యూస్ : అనుమతులు లేకుండా అనధికారికంగా సెల్ టవర్ నిర్మించారంటు మున్సిపల్ కమిషనర్ అడ్డు తగలడం తో స్థల యజమాని , కమీషనర్ పరస్పర దూషణలతో నగర పంచాయితి పరిది లోని చీపురలేటి గ్రామం అట్టుడికింది. ప్రభుత్వం స్థలం తానేమి ఆక్రమించి సెల్ టవర్ నిర్మించడం లేదని స్వంతం స్థలంలో ఏర్పాటు చేస్తుంటే తప్పేంటంటూ వెంకట రంగారెడ్డి వాదనలకు దిగారు. ఓవేళ అక్రమం భావిస్తే నోటిసు జారీ చేయకుండా మంది మార్బలంతో ట్రాక్టర్, జెసిబి లతో తరలి వచ్చి రౌడీలా కూల్చి వేస్తా ననడం ఎంత వరకు సమంజసం అంటూ నిర్వాసితుడు ప్రశ్నించారు. ఇది ఇలా ఉండగా సెల్ టవర్ నిర్మాణం ప్రభుత్వ, మున్సిపాలిటీ పరిధిలోని స్థలంలో ఏర్పాటు చేస్తే అడ్డుకోవాలి తప్ప పట్టా భూముల్లో నిర్మాణం చేపడితే అడ్డుకోవాల్సిన అవసరం ఏముందన్న వాదన వినిపించారు. పట్టా భూముల్లో నిర్మాణం చేసేటప్పుడు నిబంధన ప్రకారం మున్సిపల్ కార్యాలయానికి చెల్లించాల్సిన ఫీజు చెల్లించాలి అని అడగాలే తప్ప , దీని సాకుతో లంచం ముసుగులో అడ్డుకోవడం తగదని మండిపడ్డారు. టవర్ నిర్మాణ పనులను అడ్డు తగలేందుకు వచ్చిన కమీషనర్ తీరును నిరస్తు స్థల యజమాని వాదనకు దిగగ కుటుంబ సభ్యులు , గ్రామ ప్రజలు అండగా నిలవడంతో పరిస్థితి అదుపు తప్పుతుండడంతో అధికార యంత్రాంగం వెనుదిరిగి వెళ్ళి పోయారు.



# త్వరలో జగన్‌తో నిరుద్యోగుల కబడ్డీ : తెలుగుయువత నాయకులు



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : ఇచ్చిన హామీలను విస్మరించిన సీఎం జగన్ తో నిరుద్యోగులు కబడ్డీ ఆడతారని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంక టప్ప పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల 9నెలల పాలనలో నీకు పరిపాలనా చేతకాలేదన్నారు.వైసిపి ప్రభుత్వంలో వేలమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు నాలుగు సార్లు జాబ్ క్యాలెండర్లు సున్నా ఐదవసారైనా జాబ్ క్యాలెండర్ ప్రజలు విడుదల చేస్తావా మర్చిపోతావా . జగన్ రెడ్డి పాలన పరిపాలించమని ప్రజలు తీర్పిస్తే ప్రతిపక్ష నాయకులు పైన దాడులు కేసులు పెట్టి వేధించారని పేర్కొన్నారు.రాష్ట్రంలో లక్షలాదిగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి ఆంధ్రను ఆడుకుంటున్నాడు మూడు నెలల్లో మీ ప్రభుత్వాన్ని పాతాళ గంగలో పాత పెడతామని హెచ్చరించారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు లక్ష్మీ నరసింహ గుత్తా ధనుంజయ నాయుడు బండి పరశురాం మాట్లాడుతూ వందల పరిశ్రమలు ఎపిని వదిలి వెళ్ళిపో యాయి బ్రతుకు భారమైపోయింది భవిష్యత్ అంధకారంగా మారిపో యింది యువత చెడు దారికి మారిపోయినారని, దీనికి కారణం సైకో రెడ్డిరోజా ఏ క్రీడలో రాణించారని క్రీడాశాఖను కేటాయించారు,వారం వారం తిరుమల దర్శనానికి వెళుతున్న రోజా ఆదాయం పెంచుకోవ డం కోసమే భక్తి కోసం కాదు ? అని ప్రశ్నించారు.రోజాను అమ్మా అని పిలవాలన్న కూడా సిగ్గేస్తుందని, ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుల జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. వాలంటీర్లు, అంగన్ వాడీలు, మున్సిపల్ కార్మికులు అందరూ నిన్ను ఆడుకుంటారని,సభ్య సమాజం అసహ్యించుకున్న వ్యక్తి రాంగోపాల్ వర్మ అన్నారు.రాంగోపాల్ వర్మను కుటుంబ సభ్యులే వదిలి వెళ్ళిపోయారన్నారు. వ్యూహం సినిమాలో చంద్రబాబు, లోకేష్ లపై అసభ్యకర సన్నివేశాలు ఉంటే ఊరుకునేది లేదని, కల్పిత కథలు ఉంటే థియేటర్ల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. బాలక్రిష్ణ, చంద్రబాబు, లోకేష్ అభిమానులు రాంగోపాల్ వర్మ చిత్రీకరించిన సినిమా వ్యూహంపై ఆగ్రహంతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుప్తా ధనుంజయ నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసింహ, బండి పరశురాం, శివ తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని స్థానిక జెవివి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)2024 డైరీ, క్యాలెండర్ ను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ మనం కొత్త సంవత్సరంలో ప్రభుత్వంతో పోరాడి సాధించుకోవాల్సిన విద్యారంగ సమస్యలు ఆర్థికపరమైన సమస్యలు చాలా ఉన్నాయన్నారు. ముఖ్యంగా సిపిఎస్ రద్దు చేసి, ఒపిఎస్ ను అమలు చేసే వరకు పోరాటం కొనసాగించాలని, అన్ని రకాల సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, పోరాటాలు ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కరించబడతాయి కాబట్టి ఆదిశగా సంఘాన్ని బలోపేతం చేసుకునే విధంగా మనమందరం పునరంగితం కావాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా డైరీని జీవో పుస్తకము ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా , ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య మాట్లాడుతూ యుటిఎఫ్ ఉద్యోగుల సంక్షేమంతో పాటు విద్యారంగ సమస్యల పైన విద్యారంగాన్ని కాపాడే దిశగా కార్యాచరణ రూపొందించి పోరాటాలు ఉద్యమాలు నిర్మిస్తున్న ఏకైక సంఘం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రమణయ్య, కోశాధికారి రాఘవేంద్ర, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్ ,నాగేంద్ర ,వివిధ మండలాల నాయకులు రాజేంద్ర వెంకట్ నాయుడు వీరేశ్వరాచారి ,మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత 99 సంవత్స రాలుగా దేశంలో పాల కులు చేపట్టి అ ప్రజా స్వామిక పాలనకు వ్యతిరేకంగా, పీడికి తాడిత బాధ్యత ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ అని మం డల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొ న్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ 99 వ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ కార్మికులు కర్షకులు బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం, పీడిత ప్రజల హక్కుల సాధన కోసం, వారి అభ్యున్నతి కోసం సిపిఐ పార్టీని 1925లో ఎంఎన్ రాయి ప్రారంభిం చారన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ ప్రజలతో మమేకమై ముందుకు వెళు తోంది అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిప్పయ్య, అమర్నాథ్ చౌదరి, పాల్గొన్నారు.

